ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కాకినాడ
జిల్లా వార్తలు
గురువారం 14 ఆగస్టు 2025 | 5



కుండపోతే!



కాకినాడ నగరంలో జోరుగా కురుస్తున్న హన

- బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడడంతో జిల్లాకు భారీ వర్షాల హెచ్చరిక
- 16వరకు కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల్లో కంట్రోల్ రూంలు
- అత్యవసర సహాయం కోసం 0884-2356801 సంప్రదించాలన్న కలెక్టర్
- జిల్లాలో బుధవారం అనేకచోట్ల ఏకధాటిగా దంచికొట్టిన వర్షం
- రౌతులపూడిలో 8.4 సెం.మీ., శంఖవరం, తాళ్లరేవుల్లో 7సెం.మీ. వర్షపాతం
- కాకినాడ సహా అన్ని పట్టణాల్లో రహదారులన్నీ మోకాల్లోతు నీటితో జలమయం
- ఐదురోజులు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వాతావరణశాఖ హెచ్చరిక

(కాకినాడ, ఆంధ్రజ్యోతి)

బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడడంతో జిల్లాకు భారీ వర్షాల హెచ్చరిక జారీ అయింది. మూడు నాలుగురోజులపాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. భారీ వర్షాల ముప్పు నేపథ్యంలో కలెక్టర్‌తో పరిస్థితిని సమీక్షించింది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం నుంచి ఈనెల 16వరకు నాలుగురోజులపాటు కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూం ఏర్పాటు చేశారు. భారీవర్షాలవల్ల ఏ ఆపద వాటిల్లినా తక్షణం సహాయం కోసం 0884-2356801 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. బుధవారం నుంచి వరుసగా మూడు రోజులపాటు భారీనుంచి అతి భారీవర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున అంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. బుధవారం సాయంత్రం అన్ని మండలాల తహసీల్దార్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాలు ఉన్నచోట శిథిల భవనాల్లో ఎవరూ ఉండకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణశాఖ వెల్లడించింది. రానున్న ఐదురోజులపాటు భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. సముద్రం వెంబడి గంటకు 50 నుంచి 60కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ఐదురోజులపాటు మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించింది.

ఎక్కడికక్కడ కుండపోత..

అల్పపీడనం ప్రభావంతో జిల్లావ్యాప్తంగా బుధవారం భారీ వర్షాలు కురిశాయి. అనేకచోట్ల ఏడు సెంటీమీటర్లకు మించి వర్షపాతం నమోదైంది. అత్యధికంగా రౌతులపూడి మండలంలో 8.4 సెంటీమీటర్లు, శంఖవరం మండలంలో 7.8, తాళ్లరేవు 7.6, కరప 6.8, కాజులూరు 6.5, పెదపూడి 5.6, తొండంగి 5.1, గొల్లప్రోలు 4.7, కాకినాడరూరల్ 4.2, తుని 3.9, ఏలేశ్వరం 3.9, కాకినాడ నగరంలో 3.7, కిర్లంపూడి 3.2, జగ్గంపేట 3.1, సామర్లకోట 2.8, కోటనందూరు 2.7, పిఠాపురం 2.3, పెద్దాపురం 2.1 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. కిర్లంపూడి- రాజుపాలెం రహదారిలో భారీవృక్షం నేలకొరిగింది. ఉప్పాడ వద్ద సముద్రం అల్లకల్లోలంగా మారింది. భారీ అలలు బీచ్‌రోడ్డును తాకాయి. సముద్రంలోపల కాకినాడ పోర్టునుంచి ఆఫ్రికా దేశాలకు బియ్యం ఎగుమతులకు బ్రేక్ పడింది. నాలుగు షిప్పుల్లోకి బియ్యం లోడింగ్ నిలిచిపోయింది.

కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- 14, 15, 16 తేదీల్లో అందుబాటులో..
- ముంపు ప్రాంతాల్లో ప్రజలు ఫిర్యాదు చేయవచ్చు

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): రానున్న మూడురోజులపాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన వెలువరించారు. క్షేత్రస్థాయిలో అధికారులు అందరూ అందుబాటులో ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు రైతులకు తగిన సూచనలు ఇచ్చి అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు శిథిలస్థితిలో ఉన్న భవనాలకు దూరంగా ఉండాలన్నారు. కాకినాడ కలెక్టరేట్లో 24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోలు రూమ్ ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాలవల్ల రోడ్లు తెగినా, చెట్లు కూలిపోయినా, ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగినా టోల్‌ఫ్రీ నెంబరు, కంట్రోల్‌రూమ్‌ల్లోని సిబ్బందికి ఫోన్లు చేసి సమాచారం అందజేయాలన్నారు. అత్యవసర పరిస్థితిలో దగ్గరలో ఉన్న రెవెన్యూ డివిజన్, తహసీల్దార్ల కార్యాలయాలకు కూడా సమాచారం ఇవ్వాలన్నారు.

కలెక్టరేట్లో కంట్రోల్‌రూమ్‌లో ఉండే ఉద్యోగుల వివరాలివి..

14వతేదీన.. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు ఎండీ అహ్మద్ ఉన్నీషా(9391957377)ను సంప్రదించాలి. మధ్యాహ్నం 2గంటల నుంచి రాత్రి 8వరకు ఎన్.శ్యామల(9989468610)ను సంప్రదించాలి. తర్వాత రోజు ఉదయం 8 వరకు సమాచారం తెలపవచ్చు.

15న.. ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 2వరకు కె.సురేష్‌కుమార్ (8247655141)ను సంప్రదించాలి. మధ్యాహ్నం 2గంటల నుంచి రాత్రి 8 వరకు రఘుతేజ(9553393102)ను, రాత్రి 8నుంచి తర్వాతరోజు ఉదయం 8వరకు ఆనందబాబు(6304032530)ను సంప్రదించాలి.

16న.. ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 2వరకు జీఎస్ఎస్ శ్రీధర్ (9491343550), మధ్యాహ్నం 2గంటలనుంచి రాత్రి 8వరకు సుధామాధురి(9502017997),రాత్రి 8గంటలనుంచి తర్వాతరోజు ఉదయం 8వరకు రామశ్రీలక్ష్మి(9676361332),కొత్తపల్లి అనిల్ (9492345684) సంప్రదించాలి. ఇంకా ఏమైనా ఫిర్యాదులుంటే 0884-2356801కు చేయవచ్చును.

స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లకు ఆటంకం

కలెక్టరేట్(కాకినాడ),ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో భారీవర్షాల నేపథ్యంలో స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లకు ఆటంకంఏర్పడింది. కాకినాడ పోలీసుపరేడ్ మైదానంలో 79వ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించేందుకు అధికారులు మూడురోజులుగా ఏర్పాట్లు చేస్తున్నారు. బుధవారం కురిసిన భారీవర్షంతో ఏర్పాట్లకు ఆటంకం ఏర్పడింది. గురువారం వర్షం కురిస్తే ఎలాగని అధికారులు సమాలోచనలు చేస్తున్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు: వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించిన జేసీ

కలెక్టరేట్(కాకినాడ),ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని జేసీ రాహుల్ మీనా ఆదేశించారు. బుధవారం ఆయన కాకినాడ కలెక్టరేట్‌నుంచి వివిధ శాఖల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం నుంచి రాత్రివరకు రౌతులపూడి, శంఖవరం, కరప, తాళ్లరేవు, కాజులూరుల్లో అత్యధిక వర్షపాతం నమోదైందన్నారు. ఆయా ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో తుఫాన్ షెల్టర్లను సిద్ధంగా ఉంచాలన్నారు. వరదల వల్ల ముంపునకు గురయ్యే శివారు కాలనీలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. జిల్లాలో 70వేల హెక్టార్లలో వరినాట్లు సాగు చేసినందున పంట పొలాలకు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 14, 15, 16 తేదీల వరకు అల్పపీడనం కొనసాగే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లవద్దన్నారు. వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

21 మండలాల్లో కంట్రోల్ రూమ్‌లు

కలెక్టరేట్(కాకినాడ),ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఉన్న రెండు ఆర్డీవో కార్యాలయాలతోపాటు 21 మండలాల్లో ఉన్న తహసీల్దార్ల కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. దీంతో కాకినాడ, పెద్దాపురం ఆర్డీవో కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. 21 మండలాల్లో తహసీల్దార్లు అప్రమత్తం అయ్యారు.

యూరియా.. దొరకదేమయా!

- యూరియా కోసం వాగ్వాదాలు
- సొసైటీలు, రైతు సేవా కేంద్రాల వద్ద బారులు తీరుతున్న రైతులు
- వచ్చిన నిమిషాల వ్యవధిలోనే ఖాళీ

గొల్లప్రోలు రూరల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): రైతులకు యూరియా కష్టాలు అధికమయ్యాయి. జిల్లాలో నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని వ్యవసాయశాఖ ప్రకటనలకు, వాస్తవ పరిస్థితికి పొంతన కుదరట్లేదు. వచ్చిన స్టాకు నిమిషాల వ్యవధిలోనే ఖాళీ అయిపోతోంది. దీంతో బుధవారం యూరియాకోసం రైతుల మధ్య వాగ్వాదాలు జరిగాయి.

ఏలేరు, పీబీసీ, గోదావరి, పంపా ఆయకట్టులతోపాటు మెట్టలో పుష్కర ద్వారా సాగునీరందే ప్రాంతాల్లో ఒకే సమయంలో వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో యూరియాకు డిమాండ్‌కు పెరిగింది. ప్రైవేటు దుకాణాల నిర్వాహకులు తమవద్ద యూరియా స్టాకు లేదని చెప్తున్నారు. వ్యవసాయశాఖవద్ద ఉన్న రికార్డుల్లో నిల్వలు ఉన్నట్లు చూపిస్తున్నాయి. హోల్‌సేల్ డీలర్లవద్ద భారీగా నిల్వలు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నిల్వలను వారు రిటైల్ దుకాణాలకు ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్ చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. వీరివద్ద స్టాకు ఉండిపోతున్నా వ్యవసాయాధికారులు ఎవ్వరూ అటువైపు చూడకపోవడం అనుమానాలకు తావిస్తోంది. రకరకాల మందులకు లింక్ పెట్టడంతోపాటు హోల్‌సేలర్లే యూరియా బస్తాను రూ.300 వరకు విక్రయిస్తున్నట్టు సమాచారం.



గొల్లప్రోలు మండలం చేబ్రోలు సొసైటీవద్ద రైతుల పడిగాపులు

వచ్చింది వచ్చినట్టే..

గొల్లప్రోలు పట్టణంతోపాటు మండలంలోని గ్రామాలకు బుధవారం యూరియా స్టాకు రాగా నిమిషాల వ్యవధిలోనే ఖాళీ అయిపోయింది. గొల్లప్రోలు సొసైటీకి 20 టన్నులు, చేబ్రోలు సొసైటీకి 10టన్నులు, వన్నెపూడి, చినజగ్గంపేట రైతు సేవా కేంద్రాలకు 10 టన్నుల వంతున మొత్తం 50టన్నుల యూరియా వచ్చింది. వ్యవసాయశాఖాధికారుల పర్యవేక్షణలో రైతుకు రెండు బస్తాల వంతున విక్రయించారు. ఎమ్మార్పీ రూ266.50కేలభిస్తుండడంతో రైతులంతా ఇటువైపు మొగ్గుచూపుతున్నారు. అరగంట వ్యవధిలోనే స్టాకు ఖాళీకావడంతో మిగిలిన రైతులు సిబ్బందితో గొడవకు దిగుతున్నారు.

రైతుల సిగపట్లు

యూరియా కోసం రైతులు సిగపట్లు పడుతున్నారు. చేబ్రోలు సొసైటీ వద్ద రైతుల మధ్య తోపులాట జరిగింది. యూరియా లారీ వచ్చిన సమయంలో పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం ఏర్పడింది. వన్నెపూడిలో రైతుసేవాకేంద్రంవద్ద రైతులు 8గంటల నిరీక్షణ అనంతరం యూరియా రాగా అది సగం మందికీ సరిపోలేదు.

మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎస్పీ బిందుమాధవ్

కాకినాడ క్రైం, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): యువత భవితను నాశనం చేసే డ్రగ్స్‌ను కూకటి వేళ్లలోకి లాగి సమూలంగా అరికట్టి జిల్లాను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. ప్రధానమంత్రి మోదీ 2020, ఆగస్టు 15న నషాముక్త్ భారత అభియాన్ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ఐదేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఎస్పీ ఆధ్వర్యంలో కాకినాడ పోలీస్ కల్యాణ మండపంలో మదర్ థెరిసా నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, గవర్నమెంట్ ఐటీఐ విద్యార్థులు కలిపి 500మందితో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకంవల్ల శారీరకంగా, మానసికంగా ఉత్పన్నమయ్యే సమస్యలు వాటి నుంచి దూరంగా ఉండాల్సిన అవసరత, మాదక ద్రవ్యాలను నియంత్రించే క్రమంలో పోలీసులకు యువత సహకారం కోసం వివరించారు. ఇప్పటికే మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారికి కావాల్సిన చికిత్స, అలవాటును మాన్పించేందుకు వారికి కావాల్సిన పునరావాస ఏర్పాట్ల గురించి వివరించారు. ఈ సందర్భంగా 'నా దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చడానికి నా శక్తి మేరకు నేను చేయగలిగినంత చేస్తాను' అని విద్యార్థులతో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ ఏవై శ్రీనివాస్, జీజీహెచ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కాటన్, పుష్కరమాతా కాన్వెంట్ కమిటీ ఇన్‌చార్జి ఎస్.అజయ్, ఎస్బీ డీఎస్పీ కేవీ సత్యనారాయణ పాల్గొన్నారు.



విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకంవల్ల జరిగే అనర్థాలను వివరిస్తున్న ఎస్పీ బిందుమాధవ్

రైతు శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- విజయోత్సవ ర్యాలీలో ఎంపీ తంగెళ్ల, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ

కరప, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): రైతుశ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎంపీ తంగెళ్ల ఉదయశ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు లబ్ధి చేకూరిన సందర్భంగా వందలాది ట్రాక్టర్లతో బుధవారం నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో వారు మాట్లాడారు. వైసీపీ దుష్టపాలనతో రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడినా వెరవక, ఇచ్చినమాటకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం రైతులు, కూటమి నాయకులతో కలిసి కాకినాడ రూరల్ మండలం తూరంగి అయ్యప్పస్వామి గుడి వద్ద నుంచి కరప మండలం వేళంగి వరకు వందలాది ట్రాక్టర్లతో వారు విజయోత్సవర్యాలీలో పాల్గొన్నారు. పీఎం మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, టీడీపీ కాకినాడ రూరల్ కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబి, నులుకుర్తి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు దేవు వెంకన్న, జనసేన మండల అధ్యక్షుడు బండారు మురళి, కూటమి నాయకులు కొల్లాబత్తుల అప్పారావు, వల్లూరిరాజా, మట్టా ప్రకాష్‌గౌడ్, రంబాల వెంకటేశ్వరరావు, చంద్రు వెంకన్నరాయచౌదరి,వెలుగుబంట్ల సూరిబాబు, బోగిరెడ్డి కొండబాబు, ముద్రగడ రమేష్, గంగాధర్, గోవిందు పండు పాల్గొన్నారు.



పీఎం, సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే నానాజీ



కరపలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీ ఉదయ్, ఎమ్మెల్యే నానాజీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న పోశయ్య

వయోజనులను నూరుశాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతాం

- ప్రతిజ్ఞ చేసిన అధికారులు

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వయోజనులను నూరుశాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు పసుపులేటి పోశయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జడ్పీసీఈవో లక్ష్మణరావు,డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి, మెప్మా పీడీ ప్రియంవద, కాకినాడ నగరపాలకసంస్థ టీపీఆర్వో శైలజ తదితర అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పోశయ్య మాట్లాడుతూ అక్షర ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నూరుశాతం అక్షరాస్యత సాధిస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒక ప్రణాళికతో వయోజనుల నూరుశాతం అక్షరాస్యత సాధిస్తామన్నారు. అనంతరం అక్షర ఆంధ్ర విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలు, నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు, కిందిస్థాయి ఉద్యోగులు చేపట్టాల్సిన కార్యకలాపాలపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో డీఎల్డీవో అన్నమణి, డీఆర్డీఏ నుంచి అశోక్‌భరత్ పాల్గొన్నారు.

కూర్చుని.. తాగండి!



మొత్తం 455 షాపులు

తూర్పు గోదావరిలో 138, కాకినాడ జిల్లాలో 171, కోనసీమ జిల్లాలో 146 ప్రైవేటు మద్యం దుకాణాలు ఉన్నాయి. మొత్తంగా 452 మద్యం షాపులు 43 బార్లు ఉన్నాయి.ప్రభుత్వం బార్లకు మినహా అన్ని షాపులకూ పర్మిట్ రూంల అనుమతిస్తుంది. పర్మిట్ రూంల ద్వారా ఏడాదికి ప్రభుత్వ ఖజానాకు రూ.30 కోట్ల వరకూ జమ కానుంది. అలాగే మద్యం రాబడి పెరిగే అవకాశం ఉంది.

మద్యం షాపులకు పర్మిట్ రూమ్‌లు

- ఉమ్మడి జిల్లాలో 455 దుకాణాలు
- రూ.5 లక్షలు, రూ.7.50 లక్షల ఫీజు
- రూ.30 కోట్ల వరకూ ఆదాయం
- ప్రభుత్వం జీవో విడుదల
- మందుబాబుల ఆనందం

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం మద్యం షాపుల వద్ద పర్మిట్ రూమ్‌లకు అనుమతిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఎక్సయిజ్ చట్టంలోని సెక్షన్ 24 (ఏ)ను అదనంగా చేర్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పలు రాష్ట్రాల్లో అధ్యయనం తర్వాత కొత్త మద్యం పాలసీని అందుబాటులోకి తెచ్చింది. ప్రైవేటు మద్యం షాపులకు అనుమతిచ్చింది. జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లకు అడ్డుకట్ట వేసింది. దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చింది. జగన్ జమానాలో రాష్ట్రాన్ని వదిలి పారిపోయిన కంపెనీలు మళ్లీ తిరిగొచ్చాయి.అయితే.. ఆ మేరకు ఆదాయం సమకూరకపోవడంతో పాటు మద్యం తాగే విషయంలో మందుబాబులు ఇబ్బందులు పడుతుండడం.. బహిరంగ మద్యం పానంపై విమర్శలు రావడం వంటి అంశాలపై ప్రభుత్వం నివేదికలు రప్పించుకొని విశ్లేషణ చేసింది.పర్మిట్ రూమ్‌లు లేకపోవడమే ఇబ్బం దేనిని స్పష్టమైంది.దీంతో పర్మిట్ రూమ్‌లకు అనుమతిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది.

అనుమతి ఇలా ఇస్తారు..

మద్యం షాపుల పక్కన మద్యం తాగడానికి రూమ్‌లను అనుమతిస్తూ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం. 273ను జారీ చేసింది. దరఖాస్తు చేసుకున్న మద్యం షాపులకు(ఏ4) పర్మిట్ రూమ్‌ను మంజూరు చేస్తారు. ఏడాదికి రూ.55 లక్షల్లోపు మద్యం షాపునకు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ చెల్లించే వాళ్లకు రూ.5 లక్షలు, ఆపై రూ.85 లక్షల వరకూ రూ.7.50 లక్షల వార్షిక లైసెన్సు రుసుం కింద నిర్ణయించారు. 2019కి ముందు టీడీపీ హయాంలో ఉన్న ఫీజునే ఇప్పుడూ పెట్టారు. ఈ రుసుం చెల్లించిన వారికి అనుమతి మంజూరు చేస్తారు. పర్మిట్ రూంలో వంట చేయడానికి వీల్లేదు.షాపు సమయం ప్రకారమే పర్మిట్ రూం తెరిచి ఉంచాలి. భద్రత, పరిశుభ్రత చర్యలూ తీసుకోవాలి. ఎక్సైజ్ కమిషనరేట్ నుంచి పూర్తి ఆదేశాలు రావాలని ఎక్సైజ్ అధికారులు చెప్పారు.

తాగడానికి తిప్పలు..

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాణ్యమైన బ్రాండ్లు అందుబాటులోకి వచ్చినా.. ధరలు తగ్గినా.. చుక్కేసుకోడానికి చోటుకు మంద బాబులు తిప్పలు పడేవాళ్లు. కిళ్లీ బడ్డీల దగ్గర, చాటుమాటు ప్రదేశాల్లో తాగడం జరిగేది. పోలీసులు, ఎక్సైజ్ వాళ్ల కంటబడితే జరిమానా, కేసు లేదా 'ఎంతో కొంత' వదిలేది. ప్రైవేటు మద్యం షాపులు వచ్చినా తాగడానికి పెద్ద తతంగమే ఉండేది. ఇప్పుడు పర్మిట్‌రూమ్‌లు ఇవ్వడంతో ఆ ఇబ్బందులు తప్పనున్నాయి. బార్‌లలో అదనపు ధరలు వసూలు చేస్తుండడం, పరిశుభ్రత పట్టించుకోకపోవడం వంటి కారణాలతో మద్యం షాపుల్లోనే చుక్కేసుకోవడానికి మందుబాబులు మొగ్గు చూపుతున్నారు. అయితే పర్మిట్ రూమ్‌లు లేక ఇబ్బందిగా ఉండేది. వైసీపీ ప్రభుత్వంలో బార్‌లకు లైసెన్సు ఫీజును రెండేళ్లకు జమ చేసుకొంది. వాళ్లకు ఈ ఏడాది ఆగస్టు వరకూ సమయం ఉంది. దీంతో కూటమి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చినా రాబడిలో కూడా పెద్దగా ఫలితం కనిపించడం లేదు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చినా కొత్త బార్ పాలసీలో మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకున్నారు. అంటే ఆ మండలానికి కేటాయించిన షాపులు మండల పరిధిలో ఎక్కడైనా పెట్టుకోవచ్చు.మండల కేంద్రాల్లో జన సంచారం ఎక్కువగా ఉంటుందని అక్కడే షాపులు పెట్టారు.కాస్త పెద్ద గ్రామాల్లో సైతం మద్యం దుకాణం అందుబాటులోకి రాలేదు.ఇది కూడా రాబడిపై ప్రతికూల ప్రభావం చూపింది. ఇప్పుడు పర్మిట్ రూంలు ఇవ్వడంతో ఆ సమస్యలు తీరనున్నాయి.పెద్ద గ్రామాల్లో మినీ మద్యం షాపులు ఏర్పాటు చేయాలని మందుబాబులు కోరుతున్నారు.

ఇక రైట్.. రైట్!

- రేపటినుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టబోతున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ఈనెల 15నుంచి అమల్లోకి రానుంది. దీనికి జిల్లా ఆర్టీసీ అధికారులు సన్నాహాలు పూర్తి చేశారు. జిల్లాలో మొత్తం 177 బస్సులు ఉండగా 136 పల్లె వెలుగు, 39 అల్ట్రా పలె వెలుగు, రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులు ఈసేవ కోసం సిద్ధంగాఉన్నాయి. వీటిలో 116 సొంత బస్సులు కాగా 61 అద్దెవి.

డిపోల వారీగా..



- కాకినాడ డిపో నుంచి 71 బస్సులు తిరగనున్నాయి. వీటిలో 18 అల్ట్రా పల్లె వెలుగు, 53 పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్‌లు ఏమీ లేవు.
- తుని డిపో నుంచి 60 బస్సులకుగాను 12 అల్ట్రా పల్లె వెలుగు, 47 పల్లె వెలుగు, 1 ఎక్స్‌ప్రెస్ తిరగనున్నాయి.
- ఏలేశ్వరం డిపో నుంచి 46 బస్సులకుగాను 9 అల్ట్రా పల్లె వెలుగు, 36 పల్లె వెలుగు, 1 ఎక్స్‌ప్రెస్ తిరగనున్నాయి.

మహిళ భద్రతకు బాడీ కెమెరాలు..

మహిళలు ఎక్కువ సంఖ్యలో ఆర్టీసీ బస్సులో ప్రయాణించే అవకాశం ఉండడంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. వారి భద్రత, ఇతర ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి మహిళా కండక్టర్ కచ్చితంగా బాడీ కెమెరాలు పెట్టుకోవాలని ఆదేశించింది. సీసీ కెమెరాలను డిపోల్లో ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూములకు అనుసంధానం చేయనున్నారు. దీని ద్వారా మహిళలకు రక్షణ, భద్రతతోపాటు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం అందించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

విధివిధానాలు ఇవీ..

జిల్లాలో 60శాతం మంది మహిళలకు స్త్రీశక్తి పథకం వర్తించనుంది. ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ మూడు రకాల బస్సుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీచేసిన ఆధార్, ఓటర్, రేషన్‌కార్డులో ఏదైనా చూపించి ప్రయాణించవచ్చు. పాఠశాలల్లో కాలేజీల్లో చదువుకునే విద్యార్థినులకు ఇకపై బస్ పాస్ అవసరం లేదు. సూపర్ లగ్జరీ, ఏసీ, గరుడ, అమరావతి వంటి ప్రీమియం బస్సులకు ఈ పథకం వర్తించదు. దీంతోపాటు ఇతర రాష్ట్రాల సర్వీసుల్లోను ఉచిత ప్రయాణం వర్తించదు.

స్వాతంత్ర్య పోరులో మన యోధులెందరో..

- ఆంధ్రజ్యోతి, రాజమహేంద్రవరం

'జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ'- 'ఏ తల్లి నినుగన్నదో ఆ తల్లినే కన్నభూమి గొప్పదిరా' అనే వాక్కులను నరనరాన జీర్ణించుకున్న ఎందరో భరతమాత ముద్దుబిడ్డలు తృణప్రాయంగా అర్పించిన ప్రాణాల ప్రతిఫలమే ఈనాటి మన ఈ స్వేచ్ఛావాయువులు. భారత జాతికి ప్రతీక అయిన మువ్వన్నెల జెండా శాంతంగా, ఠీవిగా, సగర్వంగా ఎగురుతున్న రెపరెపల్లో ఎన్నో కన్నీటి గాథలు, ప్రాణ త్యాగాలు ఇమిడివున్నాయి. తెల్లదొరల పీచమణిచి తరిమికొట్టిన స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో గోదావరి తీరం రాజమహేంద్రవరానికి చెందిన ఎందరో ప్రముఖులు జాతిని మేలుకొలపడంలో ఎనలేని ఎల్లలెరుగని కృషి చేసి 'స్వాతంత్ర్యానికి' ఊపిరి పోశారు. ఉద్యమానికి అటు రొమ్మువిరిచి, ఇటు మౌనంగా పోరాడే ఎందరో యోధులను ఈ గోదావరి తీరం అందించింది. ఆ చరిత్రను ఒక్కసారి తిరగేస్తే ఆనాటి అలుపెరగని పోరాటం మన కళ్ల ముందు కదలాడుతుంది మౌనంగా..







కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని ఫ్రీడం పార్కులో స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు

గాంధీ, నేతాజీ ప్రసంగాలకు వేదిక రాజమండ్రి పాల్‌చౌక్

గోదావరి తీరాన ఎగిసిపడిన స్వాతంత్ర్య అలలు

స్వాతంత్ర్య సమరంలో రాజమహేంద్రవరం గోదావరి జిల్లాల్లో కేంద్ర బిందువుగా ఉండేది. గాంధీజీ పర్యటనకు ఈ ప్రాంతంలో ఇక్కడ నుంచే మొదలయ్యేవి. దాంతో ఎందరో ఉద్యమకారులకు ఇది కేంద్రంగా మారింది. ఇందులో కొన్ని ప్రధాన ఘట్టాలను పరిశీలిస్తే.. 1893లో రాజమహేంద్రవరం నుంచి విశాఖపట్టణానికి రైలుమార్గం వేశారు. 1900లో హేవలాక్ బ్రిడ్జి(పాత బ్రిడ్జి) నిర్మాణం తర్వాత విజయవాడకు రైళ్లు నడిచేవి. గాంధీజీ రైలులో రాజమహేంద్రవరం వచ్చి గోదావరి స్టేషనులో దిగేవారు.

● స్వదేశీ ఉద్యమ ప్రచారానికి రాజమహేంద్రవరమే ప్రముఖ కేంద్రం. 1905 జూలైలో బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా వందేమాతర ఉద్యమం మొదలైంది. అదే ఏడాది ఏప్రిల్‌లో బిపిన్ చంద్రపాల్ రాజమహేంద్రవరం వచ్చారు. అంతకుముందే స్వదేశీ ఉద్యమాన్ని ప్రోత్సహించే క్రమంలో నగరంలో కొందరు యువకులు బాల భారతి సమితిని ప్రారంభించారు. పాల్ ఇక్కడికి వచ్చినపుడు ఆయన వెంట ముట్నూరి కృష్ణారావు కూడా వచ్చారు. వాళ్లిద్దరూ మాదెండ్ల శౌరయ్య ఇంట్లో బస చేశారు. 1907 ఏప్రిల్ 19, 20, 21లో నగరంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పుడు మనం కోటిపల్లి బస్టాండ్‌గా పిలుస్తున్న ప్రాంతంలోనే పాల్ ఉత్తేజపరిచేలా ఉపన్యసించారు. అప్పట్లో ఈ ప్రాంతం విశాల మైదానంగా ఉండేది. ఇప్పుడు జెట్టీ టవర్సు ఉన్న ప్రాంతం లారీల స్టాండు. పాల్ ఉపన్యాసాలతో ప్రజల్లో దేశభక్తి ఉగ్రరూపం దాల్చి.. క్రమేణా ఆ ప్రాంతానికి పాల్‌చౌక్‌గా పేరొచ్చింది. గాంధీజీ కూడా ఇక్కడి నుంచే జాతిని మేల్కొలిపే ప్రసంగాలు చేశారు. జాతీయోద్యమంలో భాగంగా రాజమహేంద్రవరంలో జాతీయ పాఠశాల నెలకొల్పడం కోసం రాజమండ్రి కరణం సత్యవోలు గున్నేశ్వర రావు పాల్‌కి అప్పట్లో రూ.వెయ్యి విరాళమిచ్చారు. పాల్ ఉపన్యాసాలను చిలకమర్తి లక్ష్మీనరసింహ రావు తెలుగులోకి అనువదించేవారు. ఆ సందర్భంలోనే ఆయన.. "భరత ఖండంబు చక్కటి పాడియావు, హిందువులు లేగదూడలై యేడ్చుచుండ, తెల్లవారను గడసరి గొల్లవారు, పితుకుచున్నారు మూతులు బిగియగట్టి" అనే పద్యాన్ని ఆశువుగా చెప్పారు.

● 1939 సెప్టెంబరు 3న రెండో ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. అదే రోజున సుభాశ్ చంద్ర బోస్ నగరానికి వచ్చారు. ఆ ఏడాది మార్చిలో త్రిపురలో జరిగిన సభలో ఆయన కాంగ్రెసు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అయితే, కాంగ్రెసులోని మితవాదవర్గం ప్రతిష్టంభన సృష్టించింది. దాంతో బోసు తన పదవికి రాజీనామా ఇచ్చారు. క్రమశిక్షణ ఉల్లంఘించాడంటూ ఆయనను మూడేళ్ల పాటు బాధ్యతాయుత స్థానాల నుంచి కాంగ్రెసు బహిష్కరించింది. అప్పుడు ఫార్వర్డు బ్లాకును ఏర్పాటుచేసిన బోసు.. ఆంధ్రదేశ పర్యటనకు ఉపక్రమించారు. దానిలో భాగంగా నగరానికి వచ్చారు. పాల్‌చౌక్‌లో గొప్ప బహిరంగ సభ జరిగింది. ఆయన ఉపన్యాసాన్ని మద్దూరు అన్నపూర్ణయ్య తెలుగులో అనువదించారు.

● గాంధీజీ, నేతాజీ వంటి దిగ్గజ నాయకులు రాజమహేంద్రవరం వస్తే దేవత శ్రీరామమూర్తి ఇంట్లో బస చేసేవారు. జాతీయ జెండాను తన ఇంటిపై ఎగురవేసుకునే హక్కు హైకోర్టులో పోరాడి గెలిచారు శ్రీరామమూర్తి.

● రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల ఘటన స్వాతంత్ర్యోద్యమంలో ఆంధ్రదేశ యువత చురుగ్గా పాల్గొనడానికి నాంది పలికింది. బిపిన్ చంద్రపాల్ ఉపన్యాసాలతో కళాశాల విద్యార్థులు ఉత్తేజితులయ్యారు. వందేమాతరం అని రాసిన ఫ్లకార్డులను పట్టుకొని తిరిగేవారు. వందేమాతరం పతాకాన్ని, చిహ్నాలను ధరించరాదని అప్పటి ప్రిన్సిపాల్ హంటర్ నిషేధాజ్ఞలు జారీచేశాడు. కానీ వందేమాతరం పతకాలను, చిహ్నాలను ధరించి పరీక్షలకు హాజరయ్యారు. తీసేయాలని హంటర్ చెప్పినా తీయకపోవడంతో కొందరిని సస్పెండ్ చేశాడు.

● 1920లో గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమం ప్రారంభించారు. రాజమండ్రిలో మహిళలు ఆ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు. వీరిలో దేశబాంధవి దువ్వూరి సుబ్బమ్మ ముఖ్యులు.

● శిక్షణ పొందిన స్వయంసేవకులు రాజమహేంద్రవరం నుంచే సత్యాగ్రహ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. కాకినాడ, వాడపల్లి, చెన్నైల్లో సత్యాగ్రహ శిబిరాలకు తరలివెళ్లారు. దుర్గాబాయి, దువ్వూరి సుబ్బమ్మ, పెద్దాడ కామేశ్వరమ్మ మహిళలకు, కొవ్వడి లింగరాజు పురుషుల బృందానికి నాయకత్వం వహించారు.

● 1942 ఆగస్టు 5న ముంబైలో జరిగిన కాంగ్రెసు మహాసభ క్విట్ ఇండియా తీర్మానాన్ని చేసింది. గాంధీ 'డు ఆర్ డై' అనే నినాదాన్ని ప్రకటించారు. ఈనేపథ్యంలో రాజమహేంద్రవరం గోదావరి రైల్వే స్టేషనులో డాక్టరు నాగేశ్వరరావు, కొవ్విడి లింగరాజును అరెస్టు చేసి జైలుకు తరలించారు. మునిసిపల్ పార్కులో సూరంపూడి శ్రీహరిరావు సభ నిర్వహించారు. మూడో పట్టణ పోలీసులు దాడి చేయగా వాళ్లపై ప్రజలు రాళ్ల వర్షం కురిపించారు. గోదావరి స్టేషను, మూడో పట్టణ పోలీస్ స్టేషన్లపై దాడికి వెళ్లారు. డీలక్సు సెంటరులో పోలీసులతో ఒకరకంగా యుద్ధమే జరిగింది. సాయంత్రం శద్ధానంద(లాంచీల రేవు) ఘాట్‌లో బహిరంగ సభ జరిగింది.

● స్వాతంత్ర్యోద్యమానికి దన్నుగా రాజమహేంద్రిలో ఎగిసిపడిన జ్వాలలకు మౌన సాక్ష్యం నేటి నగరపాలక సంస్థ కార్యాలయ సమీపంలోని సుబ్రహ్మణ్య మైదానం. డాక్టర్ బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం సీతానగరంలో గౌతమీ సత్యాగ్రహాశ్రమాన్ని స్థాపించి.. అదే కేంద్రంగా శాసనోల్లంఘన ఉద్యమాన్ని చురుగ్గా నడిపేవారు. ఓ రోజున రాజమహేంద్రవరంలోని నాళం భీమరాజు ఇంట్లో బస చేశారు. ఈ విషయం తెలుసుకున్న రాజమండ్రి డీఎస్పీ ముస్తాఫా అలీఖాన్ నిప్పులు కక్కుతూ భీమరాజు ఇంటికి వెళ్లాడు. బయటకు పిలిచాడు. ఆయన బయటకు రాగానే లాఠీతో విరుచుకుపడి 'నీ గాంధీని ఇప్పుడు రమ్మనరా' అంటూ హేళన చేస్తూ చితకబాదాడు. మెయిన్ రోడ్డులో కొట్టుకుంటూ ఈడ్చుకెళ్లాడు. ఆ దెబ్బలతో సుబ్రహ్మణ్యం తీవ్రంగా గాయపడ్డారు. ఊపిరితిత్తులు దెబ్బతిన్నాయి. పక్కటెముకలు విరిగిపోయాయి. క్షయ వ్యాధి పీడించింది. స్వాతంత్ర్యోద్యమం కోసం వైద్య వృత్తిని సైతం పక్కన పెట్టిన బ్రహ్మజోస్యుల అనారోగ్యంతో 1936లో అందరినీ విడిచి వెళ్లిపోయారు.





పాల్‌చౌక్..

● పాల్‌చౌక్ దగ్గర స్వాతంత్ర్య సమరయోధుల పార్కు ఏర్పాటు అయ్యింది. ఇక్కడ మహిళా సమరయోధుల విగ్రహాలను నెలకొల్పారు. గోదావరి గడ్డపై నుంచి వీరోచితంగా బ్రిటిష్ వారితో పోరాడి ఎంతో హింసను ఎదుర్కొని జైలు జీవితం గడిపిన 13 మందిలో 12 మంది చరిత్ర అతి కష్టంపై జైలు రికార్డుల ద్వారా లభ్యమైంది. దీంతో వైఎస్ నరసింహారావు వారి విగ్రహాలను నెలకొల్పారు. భారతదేశం మొత్తం మీద ఇంతమంది మహిళా సమరయోధులు జైలు జీవితం అనుభవించిన దాఖలాలు ఎక్కడా లేవని చెబుతారు. ఈ పార్కు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఉండగా.. ఆంధ్ర కేసరి యువజన సమితి నిర్వహణ చూస్తోంది.

నాడు పోలీస్ పరేడ్ గ్రౌండ్.. నేడు సుబ్రహ్మణ్య మైదానం

సుబ్రహ్మణ్య మైదానం బ్రిటీష్ పాలనలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌గా ఉండేది. స్వాతంత్ర్య పోరాటానికి ప్రాణాలు అర్పించిన బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యాన్ని జాతి మరువరాదనే ఉద్దేశంతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున అంటే 1947 ఆగస్టు 15న ఆ ప్రదేశానికి 'సుబ్రహ్మణ్య మైదానం'గా కల్నల్ డీఎస్ రాజు నామకరణం చేశారు. నగరపాలక సంస్థ కూడా నోటిఫై చేసింది. నేతాజీ అంతరంగిక వైద్యులైన రాజు.. లోక్‌సభలో రెండు పర్యాయాలు రాజమహేంద్రవరానికి ప్రాతినిధ్యం వహించారు. కేంద్రమంత్రిగా కూడా సేవలందించారు. జలగం వెంగళరావు హయాంలో ఇక్కడ పోలీస్ క్వార్టర్లు కట్టడానికి ప్రతిపాదనలు రూపొందించారు. అయితే స్వాతంత్ర్య సమరవీరుడు బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం మరణానికి కారణమైన పోలీసులకు క్వార్టర్లను అక్కడ నిర్మిస్తే చరిత్ర క్షమించదంటూ వావిలాల గోపాలకృష్ణయ్య తదితరులు అడ్డుకొన్నారు. దీంతో ఆ ప్రయత్నం ఆగిపోయింది. కానీ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో షోకులకు పోయి చారిత్రక ఆనవాలును కాలగర్భంలో కలిపేశారు.

పిఠాపురంలో నేటి నుంచి రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు

» ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జట్లకు ఎంపికైన బాలబాలికలకు ఆర్ఆర్‌బీహెచ్ఆర్ క్రీడా మైదానంలో శిక్షణ

పిఠాపురం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్, ఉమ్మడి తూర్పు గోదావరి, పిఠాపురం బాస్కెట్‌బాల్ ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా పిఠాపురంలో 10వ రాష్ట్ర స్థాయి జూనియర్స్ బాలబాలికల బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ గురువారం ప్రారంభం కానుంది. పాత బస్టాండు వద్ద గల మునిసిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 17వ తేదీ వరకు జరిగే పోటీల్లో పాల్గొనేందుకు రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి బాలబాలికల జట్లు రానున్నాయి. ఇప్పటికే కొన్ని జిల్లాల నుంచి క్రీడాకారులు పిఠాపురం చేరుకోగా వారికి వసతి సౌకర్యం కల్పించారు. గురువారం సాయంత్రం నుంచి ఫ్లడ్‌లైట్ల వెలుగులో జరుగుతాయని అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మొగలి కాశీవిశ్వనాథ్, బొజ్జా మాణిక్యాలరావు, కోశాధికారి కొత్తెం సుందరకుమార్ తెలిపారు.

క్రీడాకారులకు శిక్షణ

రాష్ట్ర స్థాయి 10వ బాలబాలికల బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జట్లను ఎంపిక చేశారు. క్రీడాకారులకు పిఠాపురంలోని పాత బస్టాండు వద్ద గల బాస్కెట్‌బాల్ క్రీడా మైదానంలో ఉదయం, సాయంత్రం నుంచి రాత్రి వరకు విజయమే లక్ష్యంగా శిక్షణ ఇస్తున్నారు. బాల, బాలికల జట్లకు ఎంపికైన క్రీడాకారుల మధ్య పోటీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారులను సన్నద్ధం చేస్తున్నామని శిక్షణ కార్యక్రమాల పర్యవేక్షకుడు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి బొజ్జా మాణిక్యాలరావు (అయలు) తెలిపారు.



ఫ్లడ్ లైట్ల వెలుగులో శిక్షణ పొందుతున్న బాలురు

బాలికల జట్టు:

ఎం.మానస, బి.శాలిని, పీసీ హాసిని, పి.హరిణి (జిల్లా క్రీడా మైదానం, కాకినాడ), పి.దోలాశంకరి, సీహెచ్ ఐశ్వర్య, ఎస్.రమ్య, డి.పూజిత (రామచంద్రపురం), ఎం.మౌనిక, ఎస్.చరిష్మా (అంబాజీపేట), డి.హాసిని (గొల్లలమామిడాడ), సీహెచ్ మౌనిక, ఎం.జాహ్నవి (ఏపీఎస్పీ, కాకినాడ), డి.హాసిని, ఎ.శిరీషాదేవి, ఎం.రమ్య, ఎ.కామాక్షి (అమలాపురం), ఎల్.సాగ్వి (రాజమహేంద్రవరం), సీహెచ్ మానస, ఎస్.కావ్యశ్రీ (పిఠాపురం)

బాలుర జట్టు:

కె.జోషిత్ నారాయణ, వి.తేజస్వరూప్, కె.హర్షిత్, హర్షతేజ, ఎ.శ్యామ్, పాలల ప్రసాద్ (రామచంద్రపురం), ఎ.జగన్, వి.హేమంత్‌కుమార్ (అమలాపురం), కె.ఠాగూర్, పి.పీయూష్, పి.దత్తు, ఎస్.నందకిషోర్ (పిఠాపురం), కృష్ణారెడ్డి, గౌతమ్ (గొల్లలమామిడాడ), సీహెచ్ ఫణీంద్ర, ఎం.సూర్య (ఏపీఎస్పీ), ఆర్.గర్విన్ (జిల్లా క్రీడా మైదానం, కాకినాడ), ఎ.భువన్‌సాయి వంశీ, ప్రవీణ్ (రాజమహేంద్రవరం), ఎస్.చాణిక్య (సామర్లకోట), పి.ప్రశాంతకుమార్ (అనపర్తి)

'నన్నయ' విద్యార్థులు విశ్వ పౌరులుగా ఎదగాలి

తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్



సభికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ నరసింహ కిశోర్. చిత్రంలో 'నన్నయ' వీసీ ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యార్థులు విశ్వ పౌరులుగా ఎదగాలని తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ ఆకాంక్షించారు. నన్నయ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ర్యాగింగ్ నిరోధక వారోత్సవాల్లో భాగంగా బుధవారం జరిగిన కార్యక్రమానికి ఎస్పీ నరసింహకిషోర్, ఉప కులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నన్నయ పేరుతో స్థాపితమైన ఈ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థులంతా చాలా అదృష్టవంతులని, విశ్వజనీనమైన ఆలోచనలతో ఉండాలన్నారు. యూనివర్సిటీల్లో చదివేవారు విద్య, విజ్ఞానంలో ఉన్నతంగా ఉంటారని, ర్యాగింగ్ వంటి ఆకతాయితనానికి పోయి జీవితాలను అంధకారమయం చేసుకోవద్దన్నారు. శారీరకంగా, మానసికంగా ఇతరులను బాధపెడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన దుస్థితి దాపురిస్తుందని చెప్పారు. దుశ్చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. చదువుకునే వయసులో అపారమైన జ్ఞానాన్ని సంపాదించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. డ్రగ్స్ తీసుకుని అనేక మంది తమ జీవితాలను పాడుచేసుకుంటున్నారని, అటువంటి వాటి జోలికిపోవద్దని సూచించారు.

ఉప కులపతి ఆచార్య ప్రసన్నశ్రీ మాట్లాడుతూ ర్యాగింగ్ ఒక సంప్రదాయం కాదని, మానసిక రుగ్మతగా విద్యార్థులు గుర్తించాలన్నారు. ప్రతి విద్యార్థీ కలలు కనేందుకు సురక్షితంగా భావించే సంస్కృతి నిర్మిద్దామన్నారు. సీనియర్లు హింసించే వారిగా కాకుండా మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. వ్యక్తిత్వంతో విజయాన్ని కొలవగల ప్రదేశంగా నన్నయ విశ్వవిద్యాలయాన్ని మారుద్దామన్నారు.

అనంతరం మాదకద్రవ్య రహిత సమాజానికి కృషి చేస్తానని, ర్యాగింగ్‌కు పాల్పడనని సమావేశంలో పాల్గొన్న వారితో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎస్పీని సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, డీన్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్, లీగల్ అధికారి నాగేంద్రరావు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు

వెండితెరపై నవ్వుల రేడు రేలంగి

» పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ » పుష్కర ఘాట్ వద్ద రేలంగి విగ్రహానికి నివాళి

రాజమహేంద్రవరం కల్చరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): తెలుగు సినీ హాస్యానికి రేలంగి వెంకట్రామయ్య మకుటం లేని మహారాజు పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. హాస్య నట చక్రవర్తి, 'పద్మశ్రీ' అవార్డు గ్రహీత రేలంగి 115వ జయంతిని పురస్కరించుకుని బుధవారం రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ వద్ద గల ఆయన విగ్రహానికి మంత్రి పుష్పమాల వేసి ఘన నివాళులర్పించారు. తెలుగు తెరపై చెరగని నవ్వుల సంతకం, వెండితెరపై నవ్వుల రేడు రేలంగి అని ఆయన ప్రస్థానాన్ని మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు చిత్రసీమ నవ్వుల వనంలో వాడని పువ్వు హాస్య రేలంగి అని కొనియాడారు. తన ఆకారంతోను, ఆహార్యంతోను తెలుగు ప్రేక్షకులను హాస్యపు ఊయలలూగించిన హాస్య బ్రహ్మ అన్నారు. ఒకే షాట్‌లో, ముఖంలో పలు భావాలను మార్చి ప్రదర్శించడం, అందుకు అనుగుణంగా డైలాగ్‌లను టైమింగ్‌లో పలికి హాస్యం పండించడంలో ఆయనకు ఆయనే సాటిగా పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. కీలుగుర్రం, గుణసుందరి కథ, పాతాళభైరవి,పెద్ద మనుషులు, మాయాబజార్, మిస్సమ్మ లాంటి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించడంతో పాటు వందలాది చిత్రాల్లో కీలక పాత్రలు పోషించి వెండి తెరను ఏలిన హాస్యపు రాజు రేలంగి అని కీర్తించారు. నాలుగు దశాబ్దాల తన సినీ ప్రయాణంలో ఎన్నో విభిన్నమైన కథలు, విలక్షణమైన పాత్రలు, విరామమెరుగని విజయాలు, రేలంగి ఖాతాలో కనిపిస్తాయన్నారు. రేయింబవళ్లు చెప్పుకున్నా, తరగని అజరామర చరిత్ర రేలంగిదన్నారు. తెలుగు సినిమా హాస్య కుటుంబ వంశవృక్షాన్ని వివరిస్తే మొట్టమొదటి స్థానం ఆయనదేనన్నారు. తనదైన నటనా వైదుష్యంతో ప్రేక్షకులను నవ్వించిన రేలంగి చిరస్మరణీయుడు అన్నారు.

గౌడ, శెట్టిబలిజ సంఘ నగర గౌరవాధ్యక్షుడు బుడ్డిగ శ్రీనివాస్, అధ్యక్షుడు రెడ్డి రాజు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగర ప్రముఖులు మార్గాని నాగేశ్వరరావు, గూడూరి రాధిక, మార్గాని సత్యనారాయణ, రెడ్డి మణి, వేమన నారాయణ, బుడ్డిగ రవి, అనుసూరి పద్మలత, కడియాల వీరబాబు, కుడుపూడి సారథి, వంక మల్లిబాబు, వీరమల్ల గోపీకృష్ణ, రాయుడు శ్రీనివాస్, కడియాల వీరభద్రరావు, గెద్దాడ శేఖర్, వియ్యపు రాఘవేంద్రయాదవ్, నరవ గోపాలకృష్ణ, వెలిగట్ల రామ్‌కిషోర్, శీలం గోవిద్, వనుము శ్రీను తదితరులు పాల్గొన్నారు.



రేలంగి వెంకట్రామయ్య విగ్రహానికి నమస్కరించి నివాళులర్పిస్తున్న మంత్రి దుర్గేష్

ఐసీపీ రెండో దశ కౌన్సెలింగ్‌లో 8 మందికి ప్రవేశాలు

జేఎన్టీయూకే, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జేఎన్టీయూ, బీటీహెచ్ స్వీడన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ కొలాబొరేటివ్ ప్రోగ్రాం రెండో దశ కౌన్సెలింగ్‌ను వర్శిటీలోని సెనేట్ హాల్లో బుధవారం నిర్వహించారు. మొత్తం 10 మంది విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరు కాగా సీఎస్ఈలో ఐదుగురికి, ఏఐఎంఎల్‌లో ముగ్గురికి ప్రవేశాలు కల్పించినట్టు వర్శిటీ పీఆర్వో, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

సీతారామసత్రం కూలగొట్టాల్సిందే

అన్నవరంలో సత్రం నిర్మాణ పటిష్టతను పరిశీలించిన జేఎన్‌టీయూకే బృందం



సీతారామసత్రం పటిష్టతపై పరిశీలిస్తున్న జేఎన్‌టీయూకే బృందం

అన్నవరం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో భక్తులకు వసతి కల్పించే పురాతననిర్మాణం సీతారామసత్రం శిథిలావస్థకు చేరిందని దీనిని కూలగొట్టాల్సిందేనని జేఎన్‌టీయూకే ప్రొఫెసర్ వి.రవీంద్ర, జి.ఏసురత్నం బృందం నిర్ధారణకు వచ్చారు. బుధవారం రత్నగిరికి విచ్చేసిన వారు ఈవో సుబ్బారావు, దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ముందుగా ఆఫీస్ గదిని పరిశీలించి స్లాబ్‌పెచ్చులూడి ఉండడాన్ని చూసి అవాక్కయ్యారు. గునపం, సుత్తి తదితర పరికరాలను ఉపయోగించి భవనం పటిష్టతను పరిశీలించగా ప్రమాదకరంగా ఉందని తేల్చిచెప్పారు. దీనిపై నివేదికను 2రోజుల్లో దేవస్థానానికి అందజేయగా తదుపరి చర్యల నిమిత్తం ఈవో సుబ్బారావు కమిషనర్‌కు నివేదించనున్నారు. ముందుగా ఈ భవనం కూల్చేందుకు టెండర్లు పిలవడం, దీనిస్థానంలో కొత్తనిర్మాణం చేపట్టేందుకు టెండర్లు ఖరారయ్యాయి. దేవదాయశాఖ కమిషనర్ ఆదేశాలతో 2 నెలలక్రితం దేవదాయ శాఖ సాంకేతిక నిపుణుల బృందం పరిశీలించిన సమయంలో ఈ నిర్మాణం మరో దశాబ్దంపాటు ఇబ్బందిలేదని తెలపడంతో కూల్చివేతను నిలుపుదల చేసి నూతన నిర్మాణం సత్యగిరికొండపై ఆగమ పాఠశాలకు ఎదురుగా నిర్మించాలని నిర్ణయించారు. పనులు ప్రారంభమయ్యే దశలో జేఎన్‌టీయూకే బృందం పరిశీలనతో అధికారులు డైలామాలో పడ్డారు. దీనిని కూల్చివేసినా మాస్టర్‌ప్లాన్ ప్రకారం నిర్మాణాలు సత్యగిరికొండపైకి మార్చాలని ప్రతిపాదనలుండగా ఏ చర్యలు తీసుకుంటారో చూడాలి. కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రామకృష్ణ తదితరులున్నారు.

వామ్మో వాన..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా బుధవారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు కుండపోతగా కురుస్తూనే ఉంది. దీంతో రోడ్లు చెరువులను తలపించాయి.



పిఠాపురంలో కురుస్తున్న వర్షం





రాజమహేంద్రవరంలో ప్రజల పాట్లు



ముమ్మిడివరం జీఎంసీ కాలనీలో మురుగుకాల్వను తలపిస్తున్న ఓ వీధి





ముమ్మిడివరం, కరపలో కూలిన చెట్లు



కాకినాడలో రోడ్డుపై వర్షం నీరు

టీటీడీ టికెట్లు ఇప్పిస్తానని మోసం

ఎమ్మెల్యే పీఏ పేరిట ఫోన్లు

పట్టుకున్న పోలీసులు



పోలీసుల అదుపులో నిందితుడు

జగ్గంపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) టికెట్లు ఇప్పిస్తానని మోసం చేస్తున్న వ్యక్తిని జగ్గంపేట పోలీసులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం గుడిమూలం గ్రామానికి చెందిన 37 ఏళ్ల జి.రాజకుమార్ అలియాస్ ఆర్కే, అలియాస్ విజయ్ కుమార్, అలియాస్ వంశీ గోవాలో ఉంటున్నాడు. అతడిపై పలు చీటింగ్ కేసులు ఉన్నాయి. 2020 నుంచి 2024 వరకు సూర్యాపేట, తణుకు 2, విజయవాడ కృష్ణలంక, పాలకొల్లు, నర్సాపురం, ఎల్‌బీ నగర్ పీఎస్‌ల్లో చీటింగ్ కేసులు ఉన్నాయి. ఫేస్‌బుక్, ఇన్‌స్టా, వాట్సాప్, గూగుల్ సెర్చ్ ద్వారా వివరాలు సేకరించేశాడు. ప్రజాప్రతినిధుల వ్యక్తిగత సహాయకుడినని పరిచయం చేసుకుని టీటీడీ బ్రేక్ దర్శనం టికెట్లు ఇప్పిస్తానని నమ్మబలికి డబ్బులు ఆన్‌లైన్ ద్వారా మోసానికి పాల్పడేవాడు. ఇటీవల అతడు తూర్పుగోదావరి జిల్లా గోకవరంలో గోల్డ్‌షాప్ యజమాని పట్నాల నాగేంద్రకి ఫోన్ చేసి తాను జగ్గంపేట ఎమ్మెల్యే పీఏ అని పరిచయం చేసుకుని దర్శనం టికెట్లు ఇప్పిస్తానని అందుకు రూ.50వేలు ఖర్చవుతుందని చెప్పాడు. దీంతో నాగేంద్ర అప్రమత్తమై ఈ సమాచారాన్ని ఎమ్మెల్యేకు తెలపగా ఆయన ఆదేశాలతో పీఏ ప్రసాద్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బుధవారం వంశీని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా 14రోజుల రిమాండ్ విధించగా పెద్దాపురం సబ్‌జైలుకు తరలించామని జగ్గంపేట పోలీసులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

FINANCE

గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్. Govt. Reg.No.176/2019. **Cell: 9550648668**

AJD:244811

వధువు కావలెను

37 సంగల డైవర్స్ బిజినెస్ వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు లేదా చేదోడుగా ఉండానికి కావలెను. పిల్లలు వున్నా పర్వాలేదు. కుల ప్రసక్తి లేదు, నో డౌరీ సెల్: **6301943220, 8008440189**

AJD:244776

WANTED

★కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్స్ (Male), నర్సులు కావలెను. ప్రగతి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ ప్రకాష్‌నగర్ మెయిన్‌రోడ్, రాజమండ్రి.

Ajd:244813

డాక్యుమెంట్ పోయినది

నేను గ్నాల దుర్గమ్మ, W/o. గ్నాల చిన్నయ్య, డో.నెం.7-568, మెయిన్ రోడ్డు, రంగాపురం-533343, బిక్కవోలు లో జిరాక్స్ తీయించుకోవడం కోసం ఇంటి నుండి బైక్ పై వస్తూండగా మార్గమధ్యలో నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ 1061/2002 పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామకు గాని లేదా ఫోన్ ద్వారా తెలియపరచగలరు. సంప్ర: 9963154366, 7731063630.

AJV_14252

4 Lines CLASSIFIED Rs.230/- Only

ఖరీదైన ద్విచక్ర వాహనాలే టార్గెట్

- రాజమహేంద్రవరంలో ఇద్దరు దొంగల అరెస్ట్
- రూ.19 లక్షల విలువైన సొత్తు రికవరీ
- నిందితులపై 18 కేసులు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

రాజమహేంద్రవరం, ఆగస్టు 13 (ఆంధ్ర జ్యోతి): ఖరీదైన ద్విచక్ర వాహనాలే టార్గెట్‌గా చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను ప్రకాశం నగర్ పోలీసులు పట్టుకున్నారు. నిందితులపై వివిధ పోలీస్టేషన్లలో 18 కేసులు ఉండగా వారి నుంచి రూ.19 లక్షల విలువైన 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను సెంట్రల్ జోన్ డీఎస్పీ కె.రమేశ్ బాబు బుధవారం వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నగరంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలపై జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాలతో ప్రత్యేక నిఘా పెట్టారు. బుధవారం సీఐ బాజీలాల్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా కాకినాడ గాంధీనగర్‌కి చెందిన ఇంటి సురేంద్ర అనుమానాస్పదంగా కనిపించగా ప్రశ్నించారు. 2003 నుంచి దొంగతనాలు చేస్తున్నానని ఒప్పుకున్నాడు. అతడిపై అనకాపల్లి, రామచంద్రాపురం, కాకినాడ, పామర్రు, ప్రకాశంనగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. రామచంద్రాపురం పీఎస్‌లో నమోదైన కేసులో చివరిగా 2024లో పట్టుబడి బెయిల్‌పై బయటకు వచ్చాడు. మళ్లీ దొంగతనాలు చేస్తూ స్టిక్కరింగ్ చేసే పిఠాపురానికి చెందిన కామిరెడ్డి యేసుబాబుతో కలిసి ఖరీదైన వాహనాలను చోరీలు చేశారని డీఎస్పీ తెలిపారు. వీళ్లపై ప్రకాశంనగర్ పీఎస్‌లో 7, త్రీటౌన్‌లో 2, బొమ్మూరులో 2, జగ్గంపేటలో 3, కడియం, గోకవరం, పెద్దాపురం, పిఠాపురంలలో ఒక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయన్నారు. నిందితుల నుంచి రూ.19 లక్షల విలువైన వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసులో ప్రతిభ చూపిన సీఐ బాజీలాల్, ఎస్ఐ సతీష్, హెచ్‌సీ నాగరాజు, క్రైమ్ పీసీలు శ్రీనివాసరావు, ప్రదీప్‌కుమార్, వీరబాబు, దుర్గాప్రసాద్, శివప్రసాద్‌ను ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారని పేర్కొన్నారు.



స్వాధీనం చేసుకున్న వాహనాలు

పీఎంవీబీఆర్‌వైతో అదనపు వేతనం, ఆర్థిక ప్రోత్సాహం

ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 12 వేల కంపెనీలు నమోదు

ఈపీఎఫ్‌వో ప్రాంతీయ కమిషనర్ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

రాజమహేంద్రవరం, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన (పీఎంవీబీఆర్‌వై) ద్వారా ఉద్యోగికి అదనపు వేతనంతో పాటు యజమానికి ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) ప్రాంతీయ కమిషనర్ కె.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ మేరకు క్రెడాయ్ ప్రతినిధులతో బుధవారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పథకం ఈ నెల 1 నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. తొలిసారిగా ఉద్యోగం పొందిన వ్యక్తి ఖాతాలో ఒక నెల ఈపీఎఫ్ వేతనాన్ని (బేసిక్+డీఏ) కేంద్ర ప్రభుత్వం రెండు విడతల్లో జమ చేస్తుందన్నారు. అలా మొత్తం గరిష్ఠంగా రూ.15 వేలను పొందవచ్చన్నారు. కనీసం ఆరు నెలల నిరంతర ఉపాధి ప్రాతిపదికన ఉద్యోగం కల్పించిన యజమానికి నెలకు రూ.వెయ్యి నుంచి రూ.3 వేల వరకూ రెండేళ్ల పాటు ఇస్తారని ఆయన తెలిపారు.

తప్పనిసరిగా అమలు

ఉద్యోగికి డీబీటీ విధానంలో, యజమానికి పాన్ అనుసంధాన ఖాతాల ద్వారా ఈ ప్రోత్సాహకాలు జమ అవుతాయన్నారు. ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 వరకూ కల్పించిన ఉద్యోగాలకు పథకం వర్తిస్తుందన్నారు. రాజమండ్రి ప్రాంతీయ పీఎఫ్ కార్యాలయ పరిధిలో ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 12 వేల కంపెనీలు నమోదై ఉన్నాయని, అవన్నీ తప్పనిసరిగా ఈ పథకాన్ని అమలు చేయాల్సి ఉంటుందన్నారు. నిర్మాణ రంగంలో పెద్ద సంఖ్యలో పని చేస్తున్నారని, వారంతా పథక పరిధిలోకి వచ్చేలా క్రెడాయ్ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యోగుల పీఎఫ్ విషయంలో ఉదాశీనంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈపీఎఫ్‌వోలో సభ్యత్వం తీసుకుని కనీసం ఒక ఏడాది సర్వీసు పూర్తి చేసిన వారికి ప్రమాద బీమా రూ.2.50 లక్షల నుంచి రూ.7 లక్షల వరకూ లభిస్తుందన్నారు. ఇప్పటికే ప్రైవేటు పాఠశాలల సంఘాలు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్లు, ఆక్వా, చేనేత కార్మిక సంఘాల తో సమావేశాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సహాయ పీఎఫ్ కమిషనర్లు యు.శ్రీనివాసరావు, రాధానాథ్ పట్నాయక్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోండి

- పోలవరం పునరావాస ప్యాకేజీ అమలులో నిర్లక్ష్యం
- నిర్వాసితుడి ఆత్మహత్యాయత్న ఘటనపై జాతీయ హక్కుల కమిషన్ ఆగ్రహం
- ఏపీ పునరావాస అధికారుల వైఖరిపై ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి హుకుం

రంపచోడవరం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పోలవరం పునరావాస ప్యాకేజీ అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న పునరావాస అధికారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జాతీయ మానవ హక్కుల కమిషన్ హుకుం జారీ చేసింది. గత సంవత్సరం మే నెలలో అల్లూరి జిల్లా దేవీపట్నానికి చెందిన పోలవరం నిర్వాసితుడొకరు తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలోని పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ కార్యాలయంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై ఆంధ్రజ్యోతి తదితర పలు పత్రికల్లో వచ్చిన కథనాలపై అందిన ఫిర్యాదుపై కేసును విచారణకు స్వీకరించిన హక్కుల కమిషన్ మంగళవారం నాటి విచారణ నేపథ్యంలో సీరియస్‌గా స్పందించింది. నిర్వాసితుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అనంతరం మాత్రమే ఆయనకు అందాల్సిన పునరావాస ఫైలును కదలించడం, ఇంత జరిగినా కూడా ఏడాదిగా ఆయనకు ఇవ్వాల్సిన పునరావాసాన్ని ఇవ్వకపోవడం పట్ల కమిషన్ ఆగ్రహాన్ని వ్యక్తం చేసి పునరావాస అధికారుల తీరును ఎండగట్టింది. అంతేకాకుండా ఈ నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులను గుర్తించి చర్యలు చేపట్టాలన్న తాఖీదును కూడా ఏపీ ప్రధాన కార్యదర్శికి జారీ చేస్తూ ఆదేశించింది. వాస్తవానికి గత ప్రభుత్వంలోనే పునరావాస చర్యలను అమలు చేయడంలో నిర్లక్ష్యం జరిగింది. ప్రభుత్వం మారాక కూడా పునరావాస అధికారుల తీరు మారలేదు. దీంతో పోలవరం ప్రాజెక్టును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పూర్తి చేయాలనుకున్న కూటమి ప్రభుత్వ ప్రయత్నాలకు అధికారుల తీరే అప్రతిష్ఠను తెచ్చిపెడుతోందన్న ఆరోపణలున్నాయి. ఆయా అధికారులంతా ఒకే గూటి పక్షులు మాదిరిగా ఉండటంతో ఉన్నతాధికారులెవ్వరూ చర్యలు తీసుకోవడానికి చొరవ చూపడంలేదు. చివరికి జాతీయ హక్కుల కమిషన్‌తో ఏకంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శే అక్షింతలు వేయించుకోవాల్సిన దుస్థితికి దారితీసింది. ఈ కేసులో ఇకపై పునరావాస అధికారులు వ్యవహరించే నిర్లక్ష్యతీరు ఇలానే కొనసాగితే హక్కుల కమిషనే చర్యలకు ఉపక్రమించి, ప్రభుత్వానికి మచ్చ వచ్చే పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చించినాడ వారధిపై 18, 21 తేదీల్లో పూర్తిగా ట్రాఫిక్ నిలుపుదల

కోనసీమ కలెక్టర్ ప్రకటన



దిండి-చించినాడ వారధి

అమలాపురం, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): వశిష్ఠ నదిపై ఉభయ గోదావరి జిల్లాల మధ్య దిండి-చించినాడ మధ్య ఉన్న వారధిపై ఈ నెల 18, 21 తేదీల్లో పూర్తిగా ట్రాఫిక్‌ను నిలుపుదల చేస్తున్నట్టు కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఈ 2 రోజుల పాటు పూర్తిగా ఈ వారధిపై ఎటువంటి వాహనాల రాకపోకలు ఉండవని స్పష్టం చేశారు. మోటారు సైకిల్‌తో సహా ఏ ఒక్క వాహనం ప్రయాణించడానికి వీలు ఉండదన్నారు. జాతీయ రహదారి 216లో ఉన్న దిండి-చించినాడ మధ్య వారధికి సంబంధించి బేరింగ్ రిప్లేస్‌మెంట్ మరమ్మతుల దృష్ట్యా 2 రోజులు ట్రాఫిక్ నిలుపుదల అనివార్యమైనట్టు కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారి అథారిటీ అధికారుల, రోడ్డు కాంట్రాక్టరు బేరింగుల కొలతలు, స్లీవ్ స్థానాల ధ్రువీకరణ కోసం వంతెన స్పాన్‌లను ఎత్తివేయాలని ప్రతిపాదించారని, ఆ దిశగా ఈనెల 18, 21 తేదీల్లో ట్రాఫిక్ నిలుపుదల చేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. వాహనాల ట్రాఫిక్ మళ్లింపు విషయంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

కొత్తపేట ఎమ్మెల్యే బండారుకు తృటిలో తప్పిన ప్రమాదం



ఆలమూరులో ఎడ్ల బండిపై ఎమ్మెల్యే, నాయకులు

ఆలమూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరులో బుధవారం రైతులు నిర్వహించిన రైతు సంబరాల కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు తృటిలో భారీ ప్రమాదం తప్పింది. చొప్పెల్ల నుంచి ఆలమూరుకు చేరుకున్న ట్రాక్టర్ ర్యాలీ అనంతరం ఎడ్లబళ్లను ఏర్పాటు చేశారు. ఎడ్ల బండిపై ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతోపాటు నాయకులు ఆకుల రామకృష్ణ, ఈదల సత్తిబాబు, చిలువూరి సతీష్‌రాజు పలువురు ఉన్నారు. అక్కడ ఏర్పడిన శబ్దానికి ఒక్కసారిగా ఎడ్ల భయపడి గంతులు చేయడంతో బండి వెనుకకు తిరగబడింది. దీంతో బండిపై ఉన్న నాయకులు ఒక్కసారిగా కిందపడ్డారు. అయితే ఎమ్మెల్యే బండారు బండికి ఉన్న కొయ్యను గట్టిగా పట్టుకోవడంతో కిందపడకుండా ఉండిపోయారు. దీంతో ఆయన ప్రమాదం నుంచి బయటపడ్డారు. సతీష్ రాజు, రామకృష్ణ, సత్తిబాబుతో పాటు పలువురికి గాయాలయ్యాయి.

మంత్రుల పరామర్శ

కొత్తపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఆలమూరులో ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావును రాష్ట్ర ఐటీ మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, వ్యవసాయ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కె.అచ్చెన్ననాయుడు ఫోన్లో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అలాగే జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్‌రాజు బండారు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

సెప్టెంబరు నుంచి దేశవ్యాప్త ఉద్యమం

వర్గీకరణపై తీర్పును సుప్రీంకోర్టు పునఃపరిశీలించాలి

మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు రత్నాకర్



పిఠాపురంలో మాట్లాడుతున్న డాక్టర్ రత్నాకర్

పిఠాపురం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సెప్టెంబరు నుంచి దేశవ్యాప్త ఉద్యమం ప్రారంభిస్తామని రాక్స్, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ తెలిపారు. కాకినాడ జిల్లా పిఠాపురంలోని ప్రైవేటు ఫంక్షన్ హాలులో బుధవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును 11 మంది జడ్జీలతో కూడిన ధర్మాసనంతో పునర్విచారణ జరిపించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణపై పార్లమెంటులో చట్ట సవరణ చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టంచేశారు. సమావేశంలో నాయకులు కొప్పుల ప్రేమ్‌బాబు, నెల్లి సూరిబాబు, కూసి కొండబాబు, ఎమ్ముల సత్తిబాబు, సలాది బాబులు,కాకర వెంకట్రావు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మృతి



ప్రశాంత్ (ఫైల్)

మండపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం జెడ్.మేడపాడు లాకుల వద్ద విద్యుత్ షాక్‌కు గురై ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వసుపులేటి ప్రశాంత్ (34) బుధవారం రాత్రి మరణించాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండపేట మండలం ఇప్పనపాడుకు చెందిన ప్రశాంత్ తల్లి ఇరిగేషన్‌శాఖలో లస్కర్‌గా పనిచేస్తుండగా అదేశాఖలో ప్రశాంత్ ఔట్‌సోర్సింగ్‌లో లస్కర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం లాకులో రీడింగ్ తీసిన అనంతరం ప్రశాంత్ గేదెల షెడ్డులోకి వెళ్లగా కరెంట్ స్తంభానికి విద్యుత్ సరఫరా కావడంతో దాన్ని ముట్టుకున్న ప్రశాంత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించాడు. ఈ సంఘటనపై మండపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'లోవ'లో డీఎఫ్‌వో పరిశీలన

తునిరూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని మండలంలో లోవ క్షేత్రంలో తలుపులమ్మ అమ్మవారిని బుధవారం కాకినాడ జిల్లా అటవీ శాఖ అధికారి ప్రభాకర్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఈవో, పండితులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. శేషవస్త్రంతో సత్కరించి వేదాశీర్వచనం చేసి జ్ఞాపిక అందజేశారు. ఆలయంలో అభివృద్ధి పనులను పరిశీలించారు.



అభివృద్ధి పనులను వివరిస్తున్న ఈవో

నారాయణ కళాశాలలో అగ్నిప్రమాదం

సామగ్రి దగ్ధం

రాజమహేంద్రవరం, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం హుకుంపేటలోని నారాయణ జూనియర్ కళాశాలలో బుధవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. 5 ఫ్లోర్లు కలిగిన భవనంలో కళాశాల నడుస్తోంది. ఐదో ఫ్లోరులో హాస్టల్ ఏర్పాటు చేయడానికి మంచాలు, పరుపులు, ఫర్నీచర్ తదితర సామగ్రిని తీసుకొచ్చి సెల్లార్‌లో పెట్టారు. దీనికి ఒక వైపు దారి ఉండగా.. చుట్టూ ఐరన్ మెస్ ఉంది. గోడ పక్కన ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అక్కడ ఫీజు పోవడంతో వేస్తున్న సమయంలో నిప్పులు చెలరేగి సెల్లార్‌లోని పరుపుల పై పడ్డాయి. దీంతో మంటలు వేగంగా వ్యాపించాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మూడు ఫైరింజన్లతో అక్కడికి చేరుకుని సుమారు గంటపాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. ఆ సమయానికి ఇంకా విద్యార్థులు కళాశాలకు రాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఆస్తినష్టంపై అంచనా వేయాలని ఫైర్ అధికారులు తెలిపారు.



మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

రేషన్ డిపోల్లో ట్రైనీ కలెక్టర్ తనిఖీలు

గొల్లప్రోలు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలులోని రేషన్ డిపోల్లో ట్రైనీ కలెక్టర్ మనీషా బుధవారం తనిఖీలు నిర్వహించారు. సరుకుల నిల్వలు, ఈ-పోస్ రికార్డులను పరిశీలించారు. అనంతరం చేబ్రోలులో కోకో పామ్స్ చెంతనే అనుమతి లేకుండా గ్రావెల్‌తో ఎత్తు చేస్తున్న పొలాలను పరిశీలించారు. కన్వర్షన్ లేకుండా ఫిల్లింగ్ చేస్తుండటంతో నోటీసులు జారీ చేశామని ఆర్ఐ బాలకృష్ణ చెప్పారు.



దుర్గాడలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

చేనేతలకు అండగా ఉంటాం: వర్మ

గొల్లప్రోలు రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): చేనేతలకు కూటమి ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. గొల్లప్రోలు మండలం దుర్గాడలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి చేనేత కార్మికులు, మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వర్మను సత్కరించారు. చేనేత కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బేతా సత్యనారాయణ, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ఉలవకాయల దేవేంద్రుడు, మాజీ జడ్పీటీసీ మడికి ప్రసాద్, తూము బాబు, లక్ష్మీపతి, సతీష్, బీఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

'పెదపూడి మండలాన్ని కాకినాడలోనే కొనసాగించాలి'

పెదపూడి (కరప), ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పెదపూడి మండలాన్ని కాకినాడ జిల్లాలోనే కొనసాగించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మంత్రి సత్యకుమార్‌యాదవ్‌ను కోరారు. అనపర్తి నియోజకవర్గ పర్యటనకు వచ్చిన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. పెదపూడి మండలం భౌగోళికంగా కాకినాడకు స్వల్ప దూరంలోనే ఉందని, రాజమహేంద్రవరానికి 70-80కిలోమీటర్ల దూరం ఉంటుందన్నారు. దీనివల్ల పెదపూడి మండల ప్రజలు తూర్పు గోదావరి జిల్లా కేంద్రానికి తీవ్ర వ్యయప్రయాసలకోర్చి వెళ్లాల్సి వస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాభీష్టం, అఖిలపక్ష పార్టీల ఒత్తిడి మేరకు పెదపూడి మండలాన్ని కాకినాడ జిల్లాలో కలిపినట్టు ఆయన మంత్రికి గుర్తు చేశారు. ఇప్పుడు ఆ నిర్ణయాన్ని మార్చితే దాని ప్రభావం కూటమి పార్టీలపై పడుతుందన్నారు. క్యాబినెట్ సబ్ కమిటీలో ఈ విషయాన్ని చర్చించి పెదపూడి మండలం కాకినాడ జిల్లాలోనే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

రెండో రోజూ భారీ వర్షం

పిఠాపురం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో బుధవారం సాయంత్రం సుమారు గంటకు పైగా ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ప్రధాన రహదారులు, వీధుల్లో రోడ్ల వెంబడి డ్రైన్లు పొంగిపొర్లి నీరు ప్రవహించింది. ఉప్పాడ సెంటరు నుంచి సినిమాసెంటరు, పాత బస్టాండు, అంబేడ్కర్ సెంటరు, ఫైర్‌స్టేషన్ ప్రాంతాల్లో ప్రధాన రహదారిపై నీరు ప్రవహించడంతో వాహనచోదకులు ఇక్కట్లకు గురయ్యారు. వర్షం తగ్గే వరకు ప్రైవేటు పాఠశాలల్లో బస్సులను నిలిపివేశారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): సామర్లకోట పట్టణం, మండలంలో భారీ వర్షం కురిసింది. పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. డ్రైన్లు, రోడ్లు సమాంతరంగా ప్రవహించాయి. పలు ప్రధాన డ్రైన్ల నుంచి మురుగునీరు రోడ్లు పైకి చేరడంతో దుర్గంధం వ్యాపించింది. దీంతో ప్రజల అవస్థలు వర్ణనాతీతం. ఎన్నడూ లేని రీతిలో సాయిబాబా గుడి ఎదురుగా, రథం సెంటర్ ప్రాంతం, గోలివారి వీధి రోడ్డు, టౌన్ బ్యాంకు రోడ్డుల్లో మోకాలి ఎత్తున మురుగునీరు రోడ్లపైకి చేరింది. వరుస వర్షాలతో ముంపు బెడద తప్పట్లేదని పలు ప్రాంతాల ప్రజలు వాపోయారు. పలు వ్యాపార సముదాయాల వద్ద పెద్ద ఎత్తున నీరు నిలిచిపోయింది. కాగా రైల్వే స్టేషన్లోని ప్లాట్‌ఫామ్‌లపై షెడ్ల నుంచి నీరు కారడంతో ప్రయాణికులు తడిసి ముద్దయ్యారు.

కరప (ఆంధ్రజ్యోతి): మండలంలో బుధవారం మధ్యాహ్నం గంటసేపు ఈదురుగాలులతో వర్షం ఏకధాటిగా పడింది. పల్లపు ప్రాంతాలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు నీట మునిగాయి. గాలులకు పలుచోట్ల చెట్లు నేలకూలాయి. నడకుదురు ప్రధాన రహదారిపై భారీ వృక్షం కూలడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. స్థానికుల సమాచారంతో అధికారులు వచ్చి చెట్ల కొమ్మలను తొలగించగా ఎస్ఐ తోట సునీత, ఏఎస్ఐ సూరిబాబు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. పలుచోట్ల విద్యుత్ వైర్లు తెగిపడడంతో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

'పండుగ విజయవంతానికి సహకరిస్తాం'

కాకినాడ సిటీ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): నూతనంగా ఏర్పడిన జిల్లా సౌండ్ సిస్టమ్ ఓనర్స్, హెల్పర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ఎస్పీ బిందు మాధవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గణేశ ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు యెనిమిరెడ్డి మాలకొండయ్య సమక్షంలో వినాయకచవితి ఉత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్పీ తెలియజేశారు. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలంతా పండుగను ఆనందంగా జరుపుకోవడానికి సభ్యులు సహకారం అందించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు నడికట్ల లోవరాజు మాట్లాడుతూ నూతనంగా జిల్లా అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని 21 మండలాల్లో సమావేశాలు నిర్వహించామన్నారు. పోలీసుల సూచనలు పాటిస్తూ తమ సహకారం అందిస్తామని తెలిపారు. అసోసియేషన్ కాకినాడ అర్బన్, రూరల్ అధ్యక్షుడు దుత్తుర్తి శ్రీను, పెద్దాపురం మండల సభ్యుడు ఉప్పాటి నితిన్ తదితరులు పాల్గొన్నారు.

'వాటర్ ట్యాంకు నీటికి అక్రమ వసూళ్లు'

కార్పొరేషన్ (కాకినాడ), ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): 'నగరంలోని పర్లోవపేటలో వాటర్ ట్యాంకు నుంచి నీళ్లు రావాలంటే అపార్ట్‌మెంట్ వాసులు ప్రతి ఫ్లాట్‌కు నెలకు రూ.50 కట్టాలని స్థానిక టీడీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం ప్రతి కుటుంబం రూ.40 కడుతోంది. మోటారు పోయినప్పుడల్లా రిపేర్లకి డబ్బులు వసూలు చేస్తున్నారు' అంటూ స్థానికులు రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అదనపు కమిషనరు కమిషనరు సుధాకర్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు.

వాటర్ ట్యాంకులు, మోటార్ల నిర్వహణ ప్రభుత్వానిదేనని ఇంజనీరింగ్ అధికారులు తెలిపినట్టు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో కూడా నీటి దోపిడీ ఇలాగే జరిగిందన్నారు. ఆర్సీపీఐ నగర కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్, జిల్లా కార్యదర్శి శివకోటి రాజు, సభ్యులు వి.మంగ, జీవన, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

'మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

పెద్దాపురం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు పూర్తిరోజు వారాంతపు సెలవు అమలు చేయాలని, పండుగ సెలవులు ఇవ్వాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం కమిషనరు శ్రీకాంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ నాయకుడు క్రాంతికుమార్ మాట్లాడుతూ ప్రతిరోజూ మలినాలను శుభ్రం చేస్తున్నా కనీస భద్రత లేకుండాపోయిందని, తక్షణం రక్షణ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కమిషనరు మాట్లాడుతూ కార్మికులకు పూర్తి రోజు వారంతపు సెలవు ఇస్తామని తెలిపారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వర్రే గిరిబాబు, ఎం.కృష్ణ, అందుగుల సురేష్, అప్పారావు, వర్రే రమణ, ముత్యాల సత్యనారాయణ, దొండపాటి శేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల ఆందోళనకు అఖిలపక్ష నాయకుల మద్దతు

కాకినాడ రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం పంచాయతీ కార్మికులకు బకాయిపడ్డ మూడు నెలల జీతాలను తక్షణం చెల్లించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఆందోళనకు గ్రామంలోని అఖిలపక్ష నాయకులు బుధవారం సంఘీభావం తెలిపారు. పంచాయతీ కార్మికులకు ఒక నెల జీతం వేయడంతో అఖిలపక్ష నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పెండింగులో ఉన్న ఇంటి పన్నులను వసూలు చేసి కార్మికులకు జీతాలు ఇచ్చేందుకు మొదటి ప్రాధాన్యమివ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇంద్రపాలెం అఖిలపక్షకమిటీ కన్వీనర్ ఉదయ్‌భాస్కర్, కూటమి నాయకులు గంగయ్య, నెహ్రూ, మణికుమార్, లోవరాజు వైసీపీ నాయకులు లీలాకృష్ణ, మన ఊరు-మన బాధ్యత నాయకులు రామ్మోహన్, బాబ్జీ, రాజా, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.



విద్యాభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కోరారు. తెలుగు రైతు రాష్ట్ర నాయకుడు కంటే జగదీష్‌మోహన్ (బాబు) బంధువు సూరపురాజు జైభార్గవ్ కుటుంబ సభ్యులు రూ.3.30లక్షలతో స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాల ఆవరణలో డైనింగ్ హాలు నిర్మించడంతో పాటు ఆర్వో వాటర్ ప్లాంట్ సమకూర్చారు. బుధవారం వీటిని చినరాజప్ప ప్రారంభించారు. కంటే బాబు, బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన సభలో హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, నేతలు రాజా సూరిబాబురాజు, నూతలపాటి అప్పలకొండ, లెక్చరర్ హనుమంతరావు, అందుగుల జార్జిచక్రవర్తి ప్రసంగించారు. ఎమ్మెల్యే చినరాజప్ప, కంటే బాబులను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. తొలుత పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బలుసు శ్రీనివాసు, పాలిక కుసుమ, ఎంఈవోలు వై.శివరామకృష్ణయ్య, పట్టపగలు పుల్లయ్య, గోలితి సత్యనారాయణ, ఎండీ సైఫుల్లా, దాట్ల శ్రీను, గుడాల శంకర్, సుంకవిల్లి బాపిరాజు, వల్లూరి బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో భోజనశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చినరాజప్ప

గణేశ నిమజ్జనానికి సహకరిస్తాం

జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

సర్పవరం జంక్షన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 27 నుంచి ప్రారంభమయ్యే వినాయకచవితి మహోత్సవాల్లో భాగంగా నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లకు ప్రభుత్వపరంగా సహకారం అందిస్తామని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు. బుధవారం ఆయన సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్ సాగర గణపతి తీరంలో గణేశ విగ్రహాల నిమజ్జనం, భద్రతా ఏర్పాట్లపై నగర గణేశ ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు రంబాల వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు దూసర్లపూడి రమణరాజు, జిల్లా అధ్యక్షుడు వై.మాలకొండయ్యలతో చర్చించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నిమజ్జన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఉత్సవ సమితి నిర్వాహకులు సమావేశమై ప్రభుత్వం నుంచి ఏమి కావాలో సూచిస్తే అందుకు అనుగుణంగా సహకారం అందిస్తామన్నారు. సముద్రపు నీరు పోటుకి రోడ్డు ఇసుకలో పూడుకుపోయిందని, దానిని తొలగించి సింగిల్ పొర రోడ్డు వేస్తే రోడ్డు నుంచి నేరుగా సముద్రంలో విగ్రహాలను నిమజ్జనం చేసే వీలుంటుందని జేసీకి వివరించారు. తీరంలో తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లు, విద్యుత్, క్రేన్లు, గజ ఈతగాళ్ల ఏర్పాటుపై చర్చించారు. ఆర్డీవో మల్లిబాబు, ఎంపీడీవో పసుపులేటి సతీష్, డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఆర్ ఆంజనేయులు, రూరల్ సీఐ డీఎస్ చైతన్య కృష్ణ, ఎస్ఐ గణేష్‌కుమార్ పాల్గొన్నారు.



సూర్యారావుపేట బీచ్‌లో నిమజ్జన ఏర్పాట్లపై ఉత్సవ కమిటీ ప్రతినిధులతో చర్చిస్తున్న జేసీ





సామర్లకోట రైల్వే స్టేషన్, కాకినాడ రూరల్ రమణయ్యపేటలో జాతీయ పతాకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యాలు

జాతీయ పతాకాల పంపిణీ

సర్పవరం జంక్షన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కాకినాడ రూరల్ రమణయ్యపేటలోని ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్టు అధ్యక్షుడు రత్నప్రసాదరావు ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, రిటైర్డు పోస్టుమాస్టర్ తురగా సూర్యారావు, ఎస్.శ్రీనగేష్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, బి.సత్యనారాయణ, సత్యనారాయణచౌదరి తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట (ఆంధ్రజ్యోతి): సామర్లకోట రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ ఎం.రమేష్ రైల్వే ఉద్యోగులు, కార్మికులకు 150 జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. కేవీ గిరి, జీకేఎస్ శ్రీదేవి, అనంతలక్ష్మి, బి.కళ్యాణి, శ్రీనివాసు, చైతన్య, వాసు, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీరు అందించాలి: డీపీవో

కరప, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు అందజేయాలని జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్ సూచించారు. బుధవారం ఉదయం ఆయన మండలంలోని పాతర్లగడ్డలో పర్యటించి తడి చెత్త-పొడి చెత్త సేకరణ ప్రక్రియను పరిశీలించారు. పంచాయతీ నుంచి సరఫరా అవుతున్న తాగునీటికి నిర్వహించిన క్లోరినేషన్, ఇతర పరీక్షలను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఐవీఆర్ఎస్ కాల్స్, పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పనితీరును సమీక్షించారు. సర్పంచ్ నాగిరెడ్డి ఏసుబాబు, డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకటశ్రీనివాసరావు, కార్యదర్శి కిల్లి వరుణ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షాఫిన్, బండారు బాబి పాల్గొన్నారు.

'జాతీయ పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించాలి'

పిఠాపురం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): జాతీయ పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించేలా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఐ.శారద సూచించారు. పట్టణంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడారు. నీట్, ఐఐటీ ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా సిలబస్‌లో ప్రభుత్వం మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. ప్రిన్సిపాల్ వి.కేశవరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీసీ సంఘాల నాయకులతో ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ భేటీ

కలెక్టరేట్ (కాకినాడ), ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ బుధవారం కాకినాడలోని తన క్యాంపు కార్యాలయంలో బీసీ సంఘాలు, మత్స్యకార సంఘాల నాయకులతో భేటీ అయ్యారు. బీసీల సంక్షేమంపై ప్రత్యేకంగా చర్చించారు. ఉప్పాడ తీరంలో రూ.323 కోట్లతో నిర్మించనున్న రక్షణ గోడపై చర్చించారు. ఉప్పాడలో చేనేత కార్మికుల సంక్షేమానికి రూ.15కోట్లు మంజూరు కావడంపై బీసీలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘ ముఖ్య నాయకుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

క్విట్ కార్పొరేట్ నినాదంతో కాంగ్రెస్ ధర్నా

కాకినాడ సిటీ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకైన వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాలనే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ కాకినాడ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. తొలుత జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. క్విట్ కార్పొరేట్, క్విట్ కార్పొరేట్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దాట్ల గాంధీరాజు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి రాజు, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ మొయ్యేటి సూర్యప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు దవులూరి ధనకోటి, నాయకులు నవుడు గోవింద రావు, వనుం వెంకటరమణ, అశోక్‌కుమార్, మైలపల్లి రాజు, జి.అప్పాజీ, జి.ప్రసాద్, రమణయ్య, నాగమణి, రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు సత్యానందరావు, నాయకులు

'వీధి కుక్కలను షెల్టర్లకు తరలించేలా చర్యలు తీసుకోవాలి'

కాకినాడ సిటీ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు తీర్పులో భాగంగా నగరంలోని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబును బుధవారం గాంధీగనర్ ప్రజలు కోరారు. ఆ ప్రాంతంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన కొండబాబును మాజీ కార్పొరేటర్ గోడి సత్యవతి వెంకట్ ఆధ్వర్యంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఓలేటి మంజుల, తాతోలు నాగభూషణం, సోమిశెట్టి నాగేశ్వరరావు, కంచర్ల శ్యామ్, సత్తిబాబు, దంగేటి రామకృష్ణ, కొత్తపల్లి వెంకట్రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో నషా ముక్త్ భారత్ అభియాన్

జీజీహెచ్ (కాకినాడ), ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) దేశాన్ని మాదకద్రవ్యాలు (డ్రగ్స్) రహితంగా తీర్చిదిద్దే క్రమంలో నషా ముక్త్ భారత అభియాన్ కార్యక్రమాన్ని రూపొందించిన రోజును కాకినాడ జీజీహెచ్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్యకుమారి ఆధ్వర్యంలో ఆసుపత్రి సిబ్బందికి, వైద్య విద్యార్థులకు, నర్సింగ్ విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ వి.వరప్రసాద్, అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, న్యూరాలజీ వైద్య నిపుణుడు డాక్టర్ షరీఫ్, మినిస్టీరియల్ స్టాఫ్ అధ్యక్షుడు పాలపర్తి మూర్తిబాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు డంబెల్స్, లెజిమ్స్ బహూకరణ

గొల్లప్రోలు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు కిరాణా వర్తక సంఘం ప్రతినిధులు 50 డంబెల్స్, 50 లెజిమ్స్ బహూకరించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వీటిని విద్యార్థినులు, ఉపాధ్యాయులకు అందజేశారు. వర్తక సంఘం ప్రతినిధులు దంగేటి శ్రీరామకృష్ణ, గొల్లపూడి సత్యనారాయణ, దంగేటి రాజా, కొశిరెడ్డి అప్పలరాజు, కొత్త గణేశ్వరరావు, జల్లిగంపల ప్రసాద్, హెచ్ఎం సూర్యప్రకాశరెడ్డి పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

కాకినాడ రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సమాచార హక్కు, సహకార శాఖ కమిషనరు చావలి సునీల్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టంపై జిల్లా సహకార, ఆడిట్, విభాగ సమాచార అధికారులు, సిబ్బంది, పీఏసీఎస్ సిబ్బందికి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం డీసీవో కార్యాలయం నుంచి నాగమల్లితోట జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు.

80088 03208

ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

కాకినాడ సిటీ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేయడంతో సహాయ చర్యల నిమిత్తం కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశారు. 24 గంటలూ పనిచేసేలా 80088 03208 నెంబరును అందుబాటులో ఉంచారు. డివిజన్ పరిధిలోని అధికారులు, సిబ్బందిని ఆర్డీవో మల్లిబాబు అప్రమత్తం చేశారు. కాగా మంగళ, బుధవారాల్లో నగరంలో భారీ వర్షం కురిసింది.

'ఆ పిల్లలు ఈనెల 20లోపు దరఖాస్తు చేసుకోవాలి'

కాకినాడ రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): విద్యా హక్కు చట్టం ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న బీసీ, మైనార్టీ, ఓసీ వర్గాల పిల్లలు ఒకటో తరగతిలో ప్రవేశానికి మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 20లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సమగ్ర శిక్షా ఏపీసీ పి.వేణుగోపాలరావు కోరారు. విద్యార్థుల నివాసానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25శాతం కోటా కింద ప్రవేశం పొందవచ్చన్నారు. ఆసక్తి గల విద్యార్థులు cse.ap.gov.in వెబ్‌సైట్ చూడాలని కోరారు.



పిఠాపురంలో తిరంగా ర్యాలీ

పిఠాపురం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా పిఠాపురంలో బుధవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు ఓలేటి వెంకటేశ్వరరావు, తిరంగా ఇన్‌చార్జిలు కర్నీడి తాతయ్య, అడబాల వీరమోహనరావు, జిల్లా నాయకులు గండి కొండలరావు, డీవీఎస్ రాజు, సైతన సత్యకుమారి, ఎల్.రవీంద్రబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ స్పందన

కొత్తపల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని నాగులాపల్లి పీహెచ్‌సీ డాక్టర్ స్పందన విజ్ఞప్తి చేశారు. మూలపేట కొత్త వాడపేటలో జ్వరాలతో బాధపడుతున్న పలువురికి బుధవారం ఆమె వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులను ఉచితంగా పంపిణీ చేశారు. టీడీపీ కార్యకర్తలు కంబాల వెంకటరమణ, మేరుగు సూరిబాబు, సిద్ది నాగు, మేరుగు రాజారావు తదితరులు వైద్య సిబ్బందికి సహకారం అందించారు.



ఉచిత నేత్ర వైద్య శిబిరం

సర్పవరం జంక్షన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కాకినాడ ఏడీబీ రోడ్డులోని శ్రీషిర్డీ సాయి లారీ అసోసియేషన్ కార్యాలయంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి సహకారంతో బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కోరమండల్ సీనియర్ ఏవీపీ (మాన్యుఫాక్చరింగ్) యూనిట్ హెడ్ కె.జగన్నాథన్ ప్రారంభించారు. 211 మంది డ్రైవర్లు, హెల్పర్లకు కంటి పరీక్షలు చేశారు. వీరిలో 169 మందికి కళ్లజోళ్లు పడతాయని, వాటిని ఈ నెల 25న అందజేస్తామన్నారు. ఆరుగురు డ్రైవర్లకు కేటరాక్ట్ ఆపరేషన్లను వారంలో చేయిస్తామన్నారు. డిస్ట్రిబ్యూషన్, కమర్షియల్ సిబ్బంది, కోరమండల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘానికి అభినందనలు

కలెక్టరేట్ (కాకినాడ), ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): గుంటూరులో ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘం ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర అధ్యక్షుడిగా పి.రమేష్ బాబు, అసోసియేట్ అధ్యక్షుడిగా పన్నీర్ సెల్వం, ప్రధాన కార్యదర్శిగా ఎస్ఎస్‌వీఎస్‌కే వర్మ, కార్యవర్గ సభ్యులుగా పి.శ్రీనివాస్, జి.రాంబాబు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఆర్ఎంసీ ప్రిన్సిపల్ అభినందించారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **ఎస్. సత్యనారాయణరాజు & అసోసియేట్స్,** సర్వే నెంబరు **1** లో విస్తీర్ణం **4.0** హెక్టార్లలో **ములగపూడి** గ్రామం, **రౌతులపూడి** మండలం, **కాకినాడ** జిల్లా, ఆంధ్రప్రదేశ్, పర్యావరణ అనుమతులు యొక్క అర్డర్ నం: **SEIAA / AP / MIN / EC / KK / 06 / 2025 / 1540 /267.08 & 268.08.** తేదీ: **09-08-2025, రోడ్ మెటల్** తవ్వకం కోసం SEIAA, ఆంధ్రప్రదేశ్ నుండి పర్యావరణ అనుమతులు పొందియున్నారు. ఆ ప్రతులు పరివేష్ పోర్టల్, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, (MoEF&CC), వెబ్‌సైట్ నందు లభించును

ఇట్లు
ఎస్. సత్యనారాయణరాజు & అసోసియేట్స్,

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **శ్రీ ఎస్.రామరాజు** సర్వే నెంబరు **15** లో విస్తీర్ణం **7.707** హెక్టార్లలో **ఎస్.పైడిపాల** గ్రామం, **రౌతులపూడి** మండలం, **కాకినాడ** జిల్లా, ఆంధ్రప్రదేశ్, పర్యావరణ అనుమతులు యొక్క అర్డర్ నం: **SEIAA / AP / MIN / EC / KK / 06 / 2025 / 1542 / 267.09 & 268.09.** తేదీ: **09-08-2025, రోడ్ మెటల్** తవ్వకం కోసం SEIAA, ఆంధ్రప్రదేశ్ నుండి పర్యావరణ అనుమతులు పొందియున్నారు. ఆ ప్రతులు పరివేష్ పోర్టల్, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, (MoEF&CC) వెబ్‌సైట్ నందు లభించును

ఇట్లు
శ్రీ ఎస్. రామరాజు

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

భవిత కేంద్రానికి ప్రింటర్ బహూకరణ

జగ్గంపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): జగ్గంపేట మండలం మల్లిసాలకి చెందిన టీడీపీ ఎస్సీ నాయకుడు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు ఇంజరపు దుర్గ బాబు మేరీ దంపతులు జగ్గంపేట భవిత కేంద్రానికి రూ.13వేలు విలువైన ప్రింటర్ బహూకరించారు. దివ్యాంగులకు భోజనాలు ఏర్పాటు చేశారు. భవిత స్కూల్ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులతో హౌసింగ్ డీఈ సమావేశం

ప్రత్తిపాడు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చినశంకర్లపూడి అగ్నిప్రమాద బాధిత కుటుంబాలతో బుధవారం ప్రత్తిపాడు హౌసింగ్ డీఈ రతన్‌రాజు సమావేశమయ్యారు. 10 రోజుల కిందట చినశంకర్లపూడిలో జరిగిన అగ్నిప్రమాదంలో పిరాటి అచ్చారావు, పిరాటి అప్పన్న, మానూరి లోవరాజు, మానూరి మరిడమ్మ, ముతకల నాగరాజు తదితర కుటుంబాల గృహాలు పూర్తిగా దగ్ధమై 6 కుటుంబాలు వారు నిరాశ్రయులైన విషయం తెలిసిందే. దీంతో బాధితులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు వినతిపత్రం ఇచ్చి గృహాలు లేక ఇబ్బందులు పడుతున్నామని దృష్టికి తెచ్చారు. దీంతో ఎమ్మెల్యే వారి సమస్యను కలెక్టర్ షాన్‌మోహన్ దృష్టికి తీసుకెళ్లడంతో హౌసింగ్ డీఈ చినశంకర్లపూడి విచ్చే బాధిత గృహ నిర్మాణాలపై చర్చించారు. స్థానికులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ ఎస్.రామరాజు సర్వే నెంబరు 15 లో విస్తీర్ణం 7.707 హెక్టార్లలో ఎస్.పైడిపాల గ్రామం, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్, పర్యావరణ అనుమతులు యొక్క అర్డర్ నం: SEIAA / AP / MIN / EC / KK / 06 / 2025 / 1542 / 267.09 & 268.09. తేదీ: 09-08-2025, రోడ్ మెటల్ తవ్వకం కోసం SEIAA, ఆంధ్రప్రదేశ్ నుండి పర్యావరణ అనుమతులు పొందియున్నారు. ఆ ప్రతులు పరివేష్ పోర్టల్, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, (MoEF&CC) వెబ్‌సైట్ నందు లభించును

ఇట్లు
శ్రీ ఎస్. రామరాజు

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఎస్. సత్యనారాయణరాజు & అసోసియేట్స్, సర్వే నెంబరు 1 లో విస్తీర్ణం 4.0 హెక్టార్లలో ములగపూడి గ్రామం, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్, పర్యావరణ అనుమతులు యొక్క అర్డర్ నం: SEIAA / AP / MIN / EC / KK / 06 / 2025 / 1540 /267.08 & 268.08. తేదీ: 09-08-2025, రోడ్ మెటల్ తవ్వకం కోసం SEIAA, ఆంధ్రప్రదేశ్ నుండి పర్యావరణ అనుమతులు పొందియున్నారు. ఆ ప్రతులు పరివేష్ పోర్టల్, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, (MoEF&CC), వెబ్‌సైట్ నందు లభించును

ఇట్లు
ఎస్. సత్యనారాయణరాజు & అసోసియేట్స్,

భారీ వర్షం

జగ్గంపేట/ప్రత్తి పాడు/రౌతులపూడి/తొండంగి/అన్నవరం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం కారణంగా బుధవారం మెట్టప్రాంతంలో భారీ వర్షం కురిసింది. జగ్గంపేటలో భారీ వర్షం రహదారులను నీట ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ప్రత్తిపాడు మండల వ్యాప్తంగా సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. ఏజెన్సీ గ్రామాలకు వెళ్లే ఉలిగోగుల, మెట్టిచింత, బురదకోట రహదారులు చిత్తడిచిత్తడిగా మారాయి. రౌతులపూడి మండల గ్రామాల్లో భారీ వర్షం పడింది. రౌతులపూడిలో ఏటికాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది. మల్లంపేట వెళ్లే రహదారిలో ఏలువ వంతెనపై నీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. తొండంగి మండలంలో సాయంత్రం ఎడతెరిపి లేకుండా కుండపోతగా వర్షం కురిసింది. అన్నవరంలో భారీవర్షం కురిసింది. సుమారు 3 గంటలపాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. ప్రధాన రహదారి అంతా నీటితో నిండిపోయింది.



జలమయమైన అన్నవరం ప్రధాన రహదారి



రౌతులపూడి: పారుపాకలో కాలువ వద్ద నిలిచిపోయిన విద్యార్థులు



ప్రత్తిపాడు: ధర్మవరంలో కురుస్తున్న వర్షం

హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

శంఖవరం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఇంటిపై మువ్వెన్నల జెండా ఎగరాలని బీజేపీ ప్రత్తిపాడు మాజీ ఇన్‌చార్జి గంటా బాలుదొర తెలిపారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో కత్తిపూడి సీతారామా కళాశాల విద్యార్థులతో కలిసి హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు వరహాలుబాబు, బొమ్మిడి లోవరాజు, ప్రధాన కార్యదర్శి బొండాడ సత్యనారాయణ, సీతారామా కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వీరబాబు, మొగలి అక్కారావు, సిబ్బంది నెల్లిపూడి కృష్ణ, కుంచే పాపారావు, చల్లా లక్ష్మణ్ పాల్గొన్నారు.

'ఆదిత్య'లో గెస్ట్ లెక్చర్

గండేపల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం, సిఎస్ఐ స్టూడెంట్ చాప్టర్ సహకారంతో క్లౌడ్ బేస్ట్ అప్లికేషన్‌పై గెస్ట్ లెక్చర్ విజయవంతంగా ముగిసిందని డిప్యూటీ ప్రోచాన్సలర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రిసోర్స్ పర్సన్‌గా ఎచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, డెవోప్స్ ఇంజనీర్, నాలం జయ శంకర్ ఆదిత్య హాజరయ్యారు. పలు అంశాలు వివరించారు.

పెదమల్లాపురం కేంద్రంగా సబ్‌ప్లాన్ ఏజెన్సీ మండలాన్ని ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యేకు సాధన కమిటీ వినతిపత్రం



పెదశంకర్లపూడిలో ఎమ్మెల్యేకు వినతి అందజేస్తున్న సబ్‌ప్లాన్ ఏజెన్సీ సాధన కమిటీ సభ్యులు

ప్రత్తిపాడు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు, తుని అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 5 మండలాల్లో ఉన్న 59 సబ్‌ప్లాన్ ఏజెన్సీ గిరిజన గ్రామాలను పెదమల్లాపురం కేంద్రంగా సబ్‌ప్లాన్ ఏజెన్సీ మండలాన్ని ఏర్పాటు చేయాలని పెదమల్లాపురం మండల కమిటీ నాయకులు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాను కోరు. మండలంలోని పెదశంకర్లపూడి టీడీపీ కార్యాలయం వద్ద బుధవారం పెదమల్లాపురం మండల సాధన కమిటీ నాయకులు జర్తా ముసలయ్య, వి.బాలరాజు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కాకినాడ జిల్లాలో నాన్ షెడ్యూల్ ఏరియాగా శంఖవరం, ప్రత్తిపాడు, రౌతులపూడి, ఏలేశ్వరం, కోటనందూరు మండలాల్లోని 59 గిరిజన గ్రామాలు ఉండటం వల్ల ఈ ప్రాంతంలో నివసించే ఆదివాసీ గిరిజనులను షెడ్యూల్ ఏరియా గిరిజనులుగా గుర్తించడంలేదన్నారు. పెదమల్లాపురం మండలాన్ని ఏర్పాటు చేయాలని గిరిజన నాయకులు కోరారు.

గట్టు పరిశీలించిన ఎమ్మెల్యే

రౌతులపూడి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): బలరామపురం గ్రామ శివారు దెయ్యాల గట్టును ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరిశీలించారు. భారీ వర్షానికి గట్టు కోతకు గురై బలరామపురం, ఎ.మల్లవరం గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచి పోయాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గట్టును పరిశీలించి తక్షణమే మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఎంపీటీసీ సోమరౌతు రవి, సొసైటీ అధ్యక్షుడు పైల పైడిరాజు, చంద్రమౌళి, తహశీల్దార్ ఎన్వీ నరేష్ పాల్గొన్నారు.







రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • రాజవొమ్మంగి • అడ్డతీగల • వై రామవరం • గంగవరం • దేవీపట్నం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

మోతుగూడెం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): చింతూరు మండలం మోతుగూడెం లో బుధవారం ఆయా ప్రాంతాల్లో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. మోతుగూడెం బెటాలియన్ ఏ/42 ఆధ్వర్యంలో మోతుగూడెం పోలీస్ స్టేషన్ నుంచి జిల్లా పరిషత్ పాఠశాల ఎంపీ, యూపీ పాఠశాల, మార్కెట్ సెంటర్ వరకు జాతీయ పతాకాలు చేతిపట్టి ర్యాలీ నిర్వహించారు. మోతుగూడెం మార్కెట్ సెంటర్‌లో భారత్‌మాతాకు జై అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ పోలీసులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలి

ఎటపాక, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలని బీజేపీ మండలాధ్యక్షుడు నలజాల శ్యామ్ అన్నారు. బుధవారం నెల్లిపాక గ్రామంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. నెల్లిపాక నుంచి చోడవరం వరకు జాతీయ జెండాలతో మోటారు సైకిళ్ల ర్యాలీ నిర్వహించారు. ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి, దేశ ఐక్యత, సమైఖ్యతను చాటాలని పిలుపునిచ్చారు.

స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

రంపచోడవరం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాటు పూర్తి చేసినట్టు ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం తెలిపారు. ఈ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది హాజరుకావాలని కోరారు.



సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ఎటపాక, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): రంపచోడవరంలో ఈనెల 16, 17 తేదీల్లో నిర్వహించే సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము పిలుపునిచ్చారు దానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం గన్నవరం గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, ఎంపీటీసీ కంటే రాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా జమాల్‌ఖాన్ ఎన్నిక

చింతూరు ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): టీడీపీ చింతూరు మండలాధ్యక్షుడిగా మహమ్మద్ జమాల్‌ఖాన్ ఎన్నికయ్యారు. ఈమేరకు బుధవారం చింతూరు టీడీపీ కార్యాలయంలో ఆపార్టీ నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే శిరీషదేవీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థాగత ఎన్నికలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో అధ్యక్ష ఎన్నికలో గ్రామ, బూత్, క్లస్టర్ సభ్యులు జమాల్‌ఖాన్‌ను ఎన్నుకున్నారు. ఆయన ఎన్నికను నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాస్ యాదవ్ ప్రకటించారు. అనంతరం ఆయన్ను ఎమ్మెల్యే శిరీషదేవీ, శ్రీనివాస్ యాదవ్ సన్మానించారు.

టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు

రంపచోడవరం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల దృష్ట్యా ఏజెన్సీలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ శుభమ్ నోక్వాల్ అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ మూడు రోజులపాటు భారీ వర్షాల కారణంగా కొండ వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉందని ప్రజలు వాగులు దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. వర్షాలకు సంబంధించి సబ్ కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్లు 18004252532, 08864243561ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

డొంకరాయిని మండల కేంద్రం చేయాలి

మోతుగూడెం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): డొంకరాయిని మండల కేంద్రం చేయాలని కోరుతూ కరకా వెంకటరమణ బుధవారం అమరావతిలో ఉపసంఘాన్ని కలిసి నివేదిక ఇచ్చారు. ఆయన వెంట వార్డ్ మెంబర్ నీలాపు సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ గంగిరెడ్ల గురుమూర్తి తదితరులు ఉన్నారు.

ఉత్తమ సేవకు పురస్కారం

మారేడుమిల్లి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మారేడుమిల్లి ఎంపీడీవో తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ కలెక్టర్ నుంచి ఉత్తమ సేవకు పురస్కారం అందుకున్నారు. కలెక్టర్ కార్యాలయంలో కార్యక్రమంలో ఎంపీడీవో బుధవారం పురస్కారం అందుకున్నారు. కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.



